

నేటి దినపత్రిక

# సూర్య

గురువారం
11 జనవరి
2024
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల


# జగన్ నిర్ణయాలు.. కోటలు బద్దలు!!







ఉమ్మడి ప్రకాశంలో తామే కింగ్‌లమని చెలరేగారు.. రాజకీయాలు అంటే తమ కుటుంబాలే అన్నారు.. నాయకులుగా ఎవరినీ ఎదగనివ్వలేదు.. ఉన్నత ఆలోచనలున్న వారిని రానివ్వలేదు.. ప్రజలంటే చిన్న చూపు.. వారిని బానిసలుగానే భావించారు. బానిసజంతో రాజకీయాల్లో చక్రం తిప్పారు.. కానీ నేడు ఆ పరిస్థితి మారింది.. ప్రజల ఆలోచనలు, అభిమతం మారాయి. ప్రజాసేవ పేరుతో పెత్తనం ఇకచాలు అని ప్రజలు భావించడం.. అవే సంకేతాలు సర్వేలలో సైతం ప్రస్ఫుటం కావడంతో వైకాపా అధిష్టానం ఉమ్మడి ప్రకాశంలో కాకలుతీరిన రాజకీయ నాయకులుగా చెప్పుకునే వారికి బిగ్‌షాక్ ఇచ్చింది. ఇంటిబాట పట్టించింది.. కనీసం కలిసేందుకు అవకాశం ఇవ్వకుండా కొత్త వ్యక్తులతో ఎన్నికల బరిలోకి దిగనుంది.

- మాగుంట, బాలినేనికి లభించని సీఎం జగన్ హామీ
- మహీధర్‌రెడ్డికి నో ఛాన్స్
- దర్శి, మార్కాపురం, గిద్దలూరు, కనిగిరిలో కొలిక్కిరాని అభ్యర్థుల జాబితా
- మూడు రోజులుగా వేచి ఉన్నా బాలినేనికి లభించని సీఎం అపాయింట్‌మెంట్
- ధిక్కార స్వరం చేసిన వారిపై ఉక్కుపాదంతో అణచివేత
- జగన్ నిర్ణయాలతో కుటుంబ రాజకీయాలకు తెర

సూర్యప్రతినిధి, ఒంగోలు



ఉమ్మడి ప్రకాశం జిల్లా వైకాపా రాజకీయాల్లో అయోమయం నెలకొంది. ఒంగోలు పార్లమెంట్ సభ్యునిగా ఎవరు పోటీ చేయాలనే దానిపై మొదలైన సందిగ్ధత చివరికి టిక్కెట్లు కోల్పోయే పరిస్థితి వరకు చేరింది. ఒంగోలు ఎంపి అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులురెడ్డికి అవకాశం ఇవ్వాలని గత కొన్ని రోజులుగా ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి వద్ద గట్టిగానే తన వాదనను వినిపించారు. అయితే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పెట్టిన కండిషన్స్‌కు మాగుంట ససేమిర అనడంతో ఆయనకు ఎంపి అవకాశం ఇవ్వబోమని సీఎం చెప్పినట్లు పార్టీ వర్గీయులు అంటున్నాయి. ఈ తరుణంలో మరోసారి బాలినేని రాయబారం నడిపేందుకు సిద్ధమైనప్పటికి అది ఫలించకపోగా చివరికి తన టిక్కెట్టును కోల్పోయే పరిస్థితి నెలకొంది. ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని గిద్దలూరు నుంచి పోటీ చేయాలని వైకాపా అధిష్టానం డిసెంబర్‌లో

మిగతా 3లో

# పామూరులో 'బెల్టు' ఫుల్

- కిరాణా దుకాణాల్లో జోరుగా అమ్మకాలు
- ప్రతి ప్రాంతంలో 3 నుంచి 4 బెల్టు షాపులు
- ఆగమవుతున్న కుటుంబాలు
- పచ్చని సంసారంలో చిచ్చు అంటూ మహిళల ఆవేదన
- చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలో బెల్టుషాపు దందా మూడు బాటిల్లు ఆరు కాసులుగా తయారైంది. అధికారుల అండదండలతో రెచ్చిపోతున్న మద్యం మాఫియా గల్లీగల్లీకో బెల్ట్‌షాప్ ఏర్పాటు చేసింది. మంచినీళ్లు దొరకని షాపులు ఉన్నాయంటే అతిశయోక్తి లేదు కానీ మద్యం దొరకని చోటంటూ లేకపోవడం గమనార్హం. కిరాణా షాపుల్లోనూ నిత్యావసర సరుకుల మాదిరిగా మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్నారు. వైన్‌షాపుల్లో సమయం ప్రకారం మద్యం లభ్యమవుతుండగా బెల్డ్ షాపుల్లో మాత్రం 24 గంటలు అందుబాటులో ఉంటుంది. మద్యం టార్గెట్లు చేరుకునేందుకు బెల్ట్‌షాపులను ఏర్పాటు చేయిస్తూ అక్రమంగా మద్యం అమ్మకాలు సాగించేలా వైన్ షాపుల నిర్వాకులే ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. మండల పరిధిలోని 72 గ్రామాలలో ఎక్కడ చూసినా ప్రతి వాడలో తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి వరకు మద్యం దొరకదనే తరహాలో ఉన్నాయి. రోడ్డుకు ఆనుకొని దుకాణాలలో రెస్టారెంట్‌లా కూర్చుని మద్యం సేవిస్తుండడంతో ఆ వైపు మహిళలు వెళ్లేందుకు నానా అగచాట్లు పడుతున్నారు. అధికారుల అండదండలతో ప్రతి గ్రామంలో మూడు నుంచి నాలుగు బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి అదనంగా రూ. 30 నుంచి 50 వసూలు చేస్తున్నారు. బెల్ట్‌షాపులు గ్రామాలు లేకుండా చూస్తామని చెబుతున్న సర్కార్ యథేచ్ఛగా బెల్ట్ దుకాణాలు దర్శనమిస్తున్నాయి. గ్రామాలలో బెల్టు నిర్వహిస్తున్న విషయం అధికారులకు తెలిసినప్పటికీ తమకేమీ సంబంధం లేదన్నట్లు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. దాంతో బెల్ట్ షాపుల నిర్వాహకులు వారు ఆడిందే ఆటగా పాడిందే పాటగా నందం మహిళలు ప్రయాణించే రోడ్ల వైపు రెస్టారెంట్ లాగా గ్రామాలలో కూర్చొని మద్యం నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి మండలంలోని గ్రామాలలో బెల్టు షాపులపై దృష్టి సారించి కట్టడి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# దర్శికి వన్నె తెచ్చిన బూచేపల్లి

- ముందుగానే పండుగొచ్చింది: మంత్రి సురేష్
- ఒంగోలు జాతి ఖ్యాతిని విస్తరింపజేస్తున్న బూచేపల్లి కుటుంబం
- దర్శి రూపురేఖలు మార్చిన బూచేపల్లి: మంత్రి నాగార్జున
- ఒంగోలు జాతి ఎడ్లు అంటే మక్కువ: వెంకాయమ్మ
- పోటీలను ప్రారంభించిన బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, మంత్రులు

12 లో...



7 లో...

ఘనంగా ఎమ్మెల్యే అనగాని జన్మదినోత్సవం

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి: కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: గణతంత్ర దినోత్సవ నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ఈ వేడుకలు విజయవంతంగా నిర్వహించడానికి తీసుకోవలసిన చర్యలపై బుధవారం అన్ని శాఖల అధికారులతో కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేడుకల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా ఇప్పటినుంచే దృష్టి పెట్టాలని చెప్పారు. అతిథులను ఆహ్వానించడంలో ప్రొటోకాల్ ఉల్లంఘించరాదని స్పష్టం చేశారు. సీటింగ్, స్టాల్స్ ఏర్పాటు విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. స్వాతంత్ర్య సమరయోధులను, వారి కుటుంబ సభ్యులను ఈ కార్యక్రమాలను వీక్షించేందుకు ప్రత్యేకంగా ఆహ్వానించాలన్నారు. ప్రభుత్వ పథకాలు, ఆయా శాఖలలో సాధించిన విజయాలను తెలియజేసేలా శకటాలను రూపొందించాలని చెప్పారు. గ్రౌండ్లో ప్రదర్శన అనంతరం శకటాలు నగరంలోనూ ప్రదర్శించేలా ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలలో జిల్లాలోని దూరప్రాంత విద్యార్థులు కూడా పాల్గొనేలా చూడాలని సూచించారు. ప్రాంగణంలో ఈ వేడుకలు

మిగతా 3లో

## అనగాని రేపల్లె ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్న నాయకుడు: వేగేశన



బాపట్ల, మేజర్‌న్యూస్: రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ జన్మదిన వేడుకల్లో పాల్గొని వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బాపట్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ రేపల్లె ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్న ఏకైక నాయకుడని రేపల్లె ప్రజల కష్టాలు తీరుస్తూ కుటుంబ సభ్యుడిగా అండగా ఉంటూ వస్తున్నారు అని రేపల్లె కాకుండా రాష్ట్రమంతా అభిమానులు ఉన్నారని ఎంతోమంది యువ నాయకులు ఆదర్శంగా నిలిచాడని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ అనగాని అని పొగడ్తల వర్షం కురిపించారు. నరేంద్ర వర్మకి తోడుగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీనా యకులు వందల సంఖ్యలో సత్య ప్రసాద్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లా కలెక్టర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా యంత్రాంగం



బాపట్ల,మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పుట్టినరోజు సందర్భంగా కలెక్టర్ ఛాంబర్ లో కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, డీఆర్వో పి వెంకటరమణ, బాపట్ల ఆర్డీవో జి రవీందర్, రేపల్లె ఆర్డీవో హేలాషారోన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కృష్ణకాంత్, వివిధ శాఖల జిల్లా అధికారులు.

## గాలి కుంటి వ్యాధులకు టీకాలు



కొల్లూరు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొల్లూరు లోని ప్రభుత్వ పశు వైద్య శాలలో గేదలు, ఆవులు, ఎద్దుల కు 9,10 తేదీలలో 200 వరకు గాలి కుంటి వ్యాధి టీకాలు వేశారు. ఈ సందర్భంగా బుధవారం పశువైద్యాధి కారి డాక్టర్ బట్టు యశ్వంత్ మాట్లాడుతూ కొల్లూరు మండల పరిధిలోని పెసర్లంక గ్రామంలో టేకాలను రెండు రోజులు వేస్తామని, అదేవిధంగా గాజులంక గ్రామ ంలో 18,19 తేదీల్లో ఈ టీకా కార్యక్రమం నిర్వహిస్తామని అందరూ తమ పశువులకు తప్పనిసరిగా గాలి కుంటి వ్యాధి టీకాలు వేయించాలని ఆయన కోరారు.

## ఎన్.పి.ఎస్ వద్దు ఓ పి ఎస్ ముద్దు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: జె ఎఫ్ ఆర్ ఓ పి ఎస్ పిలుపుమేరకు న్యూ పెన్షన్ స్కీమ్ రద్దుచేసి ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ను అమలు చేయాలని దేశవ్యాప్తంగా జనవరి 8 నుండి 11 వరకు రిలే నిరాహార దీక్ష లు జరుగుతున్న నేపథ్యంలో ఏఐఆర్‌ఎఫ్ మరియు ఎస్ సి ఆర్ ఎం యు సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం బాపట్ల బ్రాంచ్ తరపున బాపట్ల రైల్వే స్టేషన్ ముందు రిలే నిరాహార దీక్ష ఉదయం 9 నుండి సాయంత్రం ఐదు వరకు నిర్వహించారు. ఈ రిలే నిరాహార దీక్షలో సౌత్ సెంట్రల్ మజ్దూర్ యూనియన్ బాపట్ల బ్రాంచ్ చైర్మన్ ఎన్ సైదులు, కార్యదర్శి కే నరేష్, పూర్వపు జెడ్ డబ్ల్యూ సి కే కృష్ణారెడ్డి కార్యవర్గం ఇతర కార్మికులతో కలిసి నిరసన తెలియజేశారు.

# అన్ని రాజకీయ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలో ఓటర్ల జాబితాలో నమోదు కోసం వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు ఓటర్ల జాబితా లో నమోదు, చేర్పులు, మార్పులకోసం ఒక లక్షా 84వేల291 ధరఖాస్తులు వచ్చాయన్నారు. వచ్చిన ఒక లక్షా 55వేల 424 అర్జీలు పరిష్కరించమన్నారు. జిల్లాలో 28వేల 501 అర్జీలు తిరస్కరించడం జరిగిందన్నారు. ఇంకను 366అర్జీలు పెండింగ్ ఉన్నా యన్నారు. జిల్లాలో ఈనెల 22వ తేదిన ఓటర్ల జాబితా ప్రచురణ జరుతుందన్నారు. జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పించడానికి చర్యలు తీసుకున్నామ న్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి పి.వెంకట రమణ, బిజెపి ప్రతినిధి కె.వి. రామకృష్ణ, బిఎస్పీ ప్రతినిధి కె.కోటేశ్వర రావు, నరసింహా రావు, ఐఎంసి డి.రవి, సిపిఐ ఎం ప్రతినిధి ఎన్.కోటేశ్వరరావు, తెలుగు దేశం పార్టీ ప్రతినిధి షేక్ మహమ్మద్ గౌస్ బాషా, వైఎస్ఆర్సిపి ప్రతినిధి ఐ మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## కోన కుటుంబం డబుల్ హ్యాట్రిక్: చల్లా రామయ్య



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాపట్ల జిల్లా వైసీపీ దివ్యాంగుల విభాగం అధ్యక్షులు చల్లారామయ్య మాట్లాడుతూ బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి బాపట్ల ను ఎంతో అభివృద్ధి చేస్తూ గత బాపట్ల కి ఇప్పటికి తేడాను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. సిఎం జగనన్న సహకారంతో ఎమ్మెల్యే కోన రఘుపతి గత ఎలక్షన్ ముందు 2019 లో ప్రజలకు వాగ్దానం చేసిన మేరకు బాపట్ల కు జిల్లా తెచ్చి, బాపట్ల లో మెడికల్ కాలేజి ని మరియు 500 పడకల ఆసుపత్రి ని నిర్మాణం చేయించి ప్రజలకు మేలు చేకూర్చారని తెలిపారు.అలాగే ప్రజల త్రాగునీటి కోసం బాపట్ల లో 100 ఎకరాల లో మంచినీటి చెరువు ఏర్పాటు చేయాలని సిఎం జగనన్న ద్వారా మంజూరు చేయించిన ఘనత కోన రఘుపతి కే దక్కుతుం దని అన్నారు. బాపట్ల లో కొంతమంది మెరుపుతీగ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు.అన్ని వర్గాల నాయకులను కలుపుకుంటూ ముందుకు వెళ్తున్న ఎమ్మెల్యే కోన రఘుపతి ని విమర్శించటాన్ని ఖండిస్తున్నానని చల్లా రామయ్య తెలిపారు.నిన్నటి వరకూ పార్టీ లో లబ్ది పొంది నేడు ఎమ్మెల్యే కోన రఘుపతి ని విమర్శించే వారందరూ ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు.మళ్ళీ మెండుగా బాపట్ల అభివృద్ధి జరగాలంటే మూడో సారి ఎమ్మెల్యే గా కోన రఘుపతి ని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ప్రజలందరూ కోరుకుంటున్నారని చల్లా రామయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల వైసీపీ నాయకులు ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు,ఆకురాతి విష్ణుమూర్తి,వియ్యాల వెంకటేశ్వర్లు,దిండి పవన్ రెడ్డి,మోతుకూరి శ్రీనివాస రావు,అచ్యుత ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## 22 వ రోజుకి చేరిన సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మె



బాపట్ల,మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కలెక్టరేట్ వెళ్ళు దారిలో ఆర్ఓబి కింద గత నెల డిసెంబర్ 20 నుండి మొదలైన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె శిభిరం నేటికీ అనగా బుధవారం నాటికీ 22 వరోజు కు చేరుకొంది.రాష్ట్ర జెయేసి కమిటి పిలుపు మేరకు బుధవారం గడ్డి ఆకులు తిని నిరసన తెలియజేసారు.ఈ సందర్భంగా బాపట్ల జిల్లా సమగ్ర శిక్షలోని పలు విభాగలకు చెందిన ఉద్యోగులు సమ్మె శిబిరంలో పాల్గొని మాట్లాడుతూ గడిచిన 22 రోజుల నుండి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయకపోగా, షోకాజ్ నోటీసులు, టెర్మినేషన్ ఆర్డర్స్ తో బెదిరింపు చర్యలు చెయ్యటం సమంజసం కాదని,ఇలాంటి బెదిరింపు చర్యలు వెనక్కి తీసుకోకపోతే సమ్మె మరింత ఉదృతం చేస్తామని ప్రభుత్వనికి హెచ్చరిక చేసారు.గతంలో పాదయాత్రలో చాలీ చాలని జీతాలతో ఉన్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రస్తుత ముఖ్యమంత్రి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి, అందరికి ఉద్యోగ భద్రత కల్పించి తమకు న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు.లేనియడల రానున్న 2024 ఎన్నికల్లో ప్రభుత్వ నిర్మాణంలో సగభాగమైన మేము కూడా తగిన న్యాయం చేస్తామని,అప్పటివరకు ఉద్యోగులు అందరు కూడా సమస్యల సాధన కొరకు ఐకమత్యంతో పోరాడాలని తెలియజేసారు.ప్రభుత్వం బెదిరింపులుకు పోకుండా చర్చలకు పిలిచి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.తామంతా ఉన్నత చదువులు చదువు కొన్నామని తమ సమస్యలకు వెంటనే పరిష్కారం మార్గం చూపి, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర సిఆర్పిల అధ్యక్షులు గిరి శ్రీనివాస్ మరియు బాపట్ల జిల్లా సమగ్ర శిక్షలోని వివిధ విభాగలకు చెందిన ఉద్యోగులైన సాయికుమార్,అశోక్,రమేష్,రాజేష్,రత్నకుమారి ,సుధా రాణి తదితరులు పాల్గొన్నారని బాపట్ల జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ప్రతినిధి జి.రమేష్ తెలియజేసారు.

## భట్టిప్రోలు లో కబడ్డీ పోటీలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలలో భాగంగా బుధవారం భట్టిప్రోలు మండల పరిధిలో నాలుగు పాఠశాలలలో పోటీలు ప్రారంభమయ్యాయి.స్థానిక తమ్మన మల్లికార్జున రావు ఉన్నత పాఠశాలలో గ్రామ సర్పంచ్ ధారా రవికిరణ్మయిచ న్నయ్య, మండల విద్యాశాఖ అధికారి ఎన్ దేవరాజ్ లు పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటల పోటీలు శారీరక దారుణ్యానికి,మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు.అది ఆలోచించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ పోటీలను ప్రవేశపెట్టటం జరిగిందన్నారు.తొలుత క్రీడాకారులకు ప్రభుత్వం సరఫరా చేసిన టీషర్టులు,టోపీలను సర్పంచి అందించారు.పోటీలను ప్రారంభించిన అతిధులు క్రీడాకారులకు ఆల్ ద బెస్ట్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందులూరిరామ కోటేశ్వరరావు, పిఈటిలు తదితర ఉపాధ్యాయులు,విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



# పార్టీ నుంచి పొమ్మనలేక పొగ పెడుతున్నారు కోన: తాండ్ర సాంబశివరావు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: జగన్ మోహన్ రెడ్డి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో 175 కి 175 సీట్లు తీసుకు రావాలని ప్రతి ఒక్క ఓటరుని జాగ్రత్త చేయమని అందరినీ కలుపుకొని వెళ్ళాలి అని ఎమ్మెల్యే లకి సమన్వయ కర్తలకి చెప్తుంటే బాపట్ల లో మాత్రం సొంత వైసీపీ పార్టీ నాయకులను ప్రజా ప్రతినిదులను సైతం ప్రెస్ మీట్ లు పెట్టించి మరీ పార్టీ ఒదిలి వెళ్ళమని బెదిరించడం తిట్టించటం సరైన పద్ధతి కాదని బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర హితవు పలికారు. బాపట్ల లో కూడా బాబా సాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగం ప్రకారమే నడుచుకోవాలి తప్ప సొంత రాజ్యాంగాలు చెల్లవు అని తెలియజేశారు. ఒకప్పుడు కోనా రఘుపతి అనుచరులు అంటే విద్యావంతులు, విశ్రాంత ఉద్యోగులు మరియు సమాజంలో పేరు ప్రతిష్టలు కలిగిన వారు ఉండేవారు కానీ నేడు అందుకు పూర్తి భిన్నంగా కోనా అనుచరుల పరిస్తితి తయారు అయింది అని ఎంపీటీసీ తాండ్ర దుయ్యబట్టారు. బూతులు ఎక్కువగా మాట్లాడే వారే కోనా అనుచరులు గా కొంత మంది ఉన్నారని బాపట్ల ప్రజలు చర్చించుకోవడం విచారకరం అన్నారు. మూడో సారి ముచ్చటగా గెలవాలంటే బూతులు తిట్టటం లో రాజు గాను అసభ్య పదజాలాలు వాడటం లో రారాజు లు గాను భావించే కొంత మంది అనుచరులను కట్టడి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని గమనించక పోతే విద్యావంతులైన బాపట్ల ప్రజలు తమ నిర్ణయాలతో మీరే బాధ పడవలసిన అవసరం వస్తుంది అని తెలియ జేశారు. షుమారుగా పదిహేను సంవత్సరాల పాటు ఏ నాయకుడి అభివృద్ధి కోసం కష్ట పడ్డానో ఆ నాయకుడే తన సొంత మనుషుల చేత తిట్టించటం కొట్టిస్తా అనటం బాధాకరం అని అన్నారు. బాపట్ల ప్రజలు విద్యావంతులు అన్ని గమనిస్తున్నారు అని ఎంపీటీసీ తాండ్ర తెలియజేశారు. విద్యా కేంద్రంగా ఉన్న బాపట్లను బూతు మాటల కేంద్రంగా తయారు చేయవద్దని ఎంపీటీసీ తాండ్ర హితవు పలికారు. వీలైతే పది మంది నీ కలుపుకొని పార్టీకి బలం చేకూర్చి పది ఓట్లు ఎక్కువ ఎపించుకోనే విధంగా ఉండాలి కాని ఇలా సొంత పార్టీ నాయకులను ప్రజా ప్రతినిదులను కూడా పార్టీ నుండి వెళ్ళమని చెప్పే సంస్కృతి రానున్న రోజుల్లో వైసీపీ కి హానికరం అని తెలియజేశారు. వైఎస్సార్ నీ అభిమానించే వారైనా జగన్ మోహన్ రెడ్డి నీ ప్రేమించే వారైనా స్థానిక నాయకుడిని ఇష్ట పడనప్పుడు వైసీపీ లో ఉండకూడదు అనటం హాస్యాస్పదం అని ఎంపీటీసీ తాండ్ర అన్నారు. ప్రజా ప్రతినిదులను సైతం అగౌరవ పరిచే విధంగా మాట్లాడించే విధానానికి స్వస్తి పలకక పోతే బాపట్ల ప్రజలు పూర్తిగా స్వస్తి పలికే ప్రమాదం ఉంది కనుక ఇప్పటికైనా మేలుకోవాలన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ గెలుపే ధ్యేయంగా అందరినీ కలుపుకొని వెళ్తే మంచి ఫలితాలు ఉంటాయి తప్ప ఇలా ఒకరిని ఒకరు దుషించు కోవటం మంచి పద్ధతి కాదని తెలియ జేశారు. రాజకీయాలలో విమర్శలు కూడా హుందాతనం గా ఉన్నప్పుడే ప్రజల మెప్పు పొందవచ్చు అని ఎంపీటీసీ తాండ్ర అన్నారు.

# సామాజిక న్యాయం జగన్‌తోనే సాధ్యం:మంత్రి సురేష్

ఒంగోలు, మేజర్‌న్యూస్: దళిత బడుగు బలహీనవర్గాలను అక్కున చేర్చుకున్న వ్యక్తి ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. విజయవాడ నడిబొడ్డున రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్ర మానికి ఈనెల 19న తరలి వెళ్లేందుకు కొండపి నియోజకవర్గం స్థాయిలో సన్నాహక సమావేశాన్ని ఒంగోలులోని ఎమ్మెస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వ హించారు. ఈ సమావేశానికి కొండేపి నియో జకవర్గంలోని అన్ని మండలాల నాయకులు కార్యకర్తలు దళిత సంఘాల మేధావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో సామాజిక న్యాయం జగనన్నతోనే సాధ్యం అని, ప్రతిపక్ష టిడిపి నాయ కులు దళితులను హేళన చేసి అసహ్యించుకుంటే అక్కున చేర్చుకున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత ఇచ్చి, పదవుల్లో అగ్రస్థానం కల్పించిన వ్యక్తి జగనన్న అని అన్నారు. ప్రతిపక్ష టిడిపి నాయ కులు ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో, అమ రావతి చిల్ల చెట్ల మధ్య అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని చూస్తే, సీఎం జగన్ విజయవాడ నడిబొడ్డున విలువైన స్థలంలో 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటుచేసి దళిత బడుగు బలహీనవర్గాల పట్ల ఆయనకున్న అభిమానాన్ని చాటుకున్నారని చెప్పారు. ఈనెల 19న జరిగే విగ్రహావిష్కరణకు కొండపి నియోజకవర్గం



నుంచి అధిక సంఖ్యలో హాజరయ్యేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలువురు నాయకులు వారి వారి అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ సీఎం జగన్ చేపట్టిన ఈ విగ్రహ ఏర్పాటు పట్ల ఆయనను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. దళిత బడుగు బలహీన వర్గాలంతా ఏకమై రాబోయే ఎన్నికల్లో కొండపి నియోజకవర్గం నుంచి ఆదిమూలపు సురేష్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించి సీఎం జగన్‌కు కానుకగా ఇస్తామని సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ సురేష్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు. సమావేశం ప్రారంభానికి ముందు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి పలువురు నివాళు లర్పించారు. అనంతరం నియోజక వర్గం నుంచి భారీగా తరలివెళ్లేందుకు అవసరమైన ఏర్పాట్లుపై చర్చించి పలు తీర్మానాలు చేశారు.

## కిమ్స్‌లో గుండెకు అరుదైన శస్త్ర చికిత్స విజయవంతం

### డాక్టర్ల బృందానికి అభినందనలు




ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని కిమ్స్ హాస్పిటల్‌ల్లో గుండె వ్యాధికి అరుదైన శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించారు. హాస్పిటల్ బృందాన్ని అభినందించారు. బుధవారం వైద్యశాలలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో సర్జరీకి సంబంధించిన పూర్తి వివరాలను వివరించారు. ఒంగోలు, కేశవరాజుపేట వాసి పొట్టూరి నాగరాజు, 57 సం. వయస్సు వ్యక్తి అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఒంగోలు, కిమ్స్ హాస్పిటల్‌లో కార్డియోథొరాసిక్ వ్యాస్కులర్ సర్జన్ డా. పొన్నపాటి లక్ష్మణ్‌రెడ్డిని సంప్ర దించారు. డాక్టర్ పరీక్షించి అతనికి ఎడమ వైపు కవాటిన్ని మార్చాలని, కుడివైపు కవాటానికి రిపేరు చేయాలని, గుండె రక్తనాళానికి బైపాస్ సర్జరీ చేయాలని నాగరాజు కుటుంబసభ్యులకు తెలిపారు. నాగరాజుకి డా.వై.యస్.ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా డిసెంబరు 18న, 2023 తేదీన నాగరాజుకి డా. పొన్నపాటి లక్ష్మణ్ రెడ్డి 5 గంటల నుండి 6 గంటల పాటు ఆపరేషన్ చేశారు. గుండె రక్తనాళానికి బైపాస్ సర్జరీతో పాటు ఎడమవైపు కవాటం మార్పుతో పాటు కుడి కవాటానికి రిపేరు చేయడం ద్వారా సర్జరీని విజయవంతం చేశారు. మెడికల్ సూపరింటెండెంట్ డా. టి.హరిరెడ్డి మాట్లాడుతూ సర్జరీలో పాల్గొన్న కార్డియాలజీ వైద్య బృందాన్ని, కార్డియో థొరాసిక్ వ్యాస్కులర్ సర్జన్ డా. లక్ష్మణ్ రెడ్డిని, అనస్థీయాలజీ డాక్టర్ ఎమ్. రామకృష్ణ వైద్య బృందాన్ని, టెక్నీషియన్లని. డా. వైయస్సార్ ఆరోగ్య శ్రీ జిల్లా కోఆర్డినేటర్ డా.పి.హేమంత్ కుమార్‌ని అభినందించారు. ఈ సందర్భంగా డా.వైయస్సార్ ఆరోగ్యశ్రీ జిల్లా కోర్డినేటర్ డా.పి.హేమంత్ కుమార్ మాట్లాడుతూ కిమ్స్ హాస్పిటల్ ఒంగోలులో అన్ని రకాల వైద్యసేవలను ప్రకాశం జిల్లా, చుట్టు ప్రక్కల జిల్లాల ప్రజలకు డా. వైయస్సార్ ద్వారా అందించటం జరుగుతుందని తెలియజేశారు. డా. లక్ష్మణ్‌రెడ్డి మాట్లాడుతూ గడిచిన 8 నెలల కాలంలో 220 బైపాస్ సర్జరీలు చేయటం ద్వారా 98 శాతం సక్సెస్ రేట్ సాధించటం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. అత్యాధునిక వైద్య సేవలు ప్రకాశం జిల్లా వాసులకి ఎప్పటికప్పుడూ అందు బాటులోకి తీసుకుని రావడానికి సహకరించిన కిమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ బొల్లినేని భాస్కర రావుని ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ టి.గిరి నాయుడుని కిమ్స్ హాస్పిటల్ ఒంగోలు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కె. అంకిరెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ డా. టి శ్రీ హరిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## కొత్తపట్నం పోలీస్‌స్టేషన్ ఎదురు ట్రాక్టర్ - ఆటో ఢీ

### - ఆరుగురికి తీవ్ర గాయాలు

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురు ట్రాక్టర్ ఆటోఢీ కొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఆరుగురికి తీవ్ర గాయా లైనట్లు స్థానిక ఎస్సై బి. సాంబశివరావు తెలియజేశారు. వివరాల్లోకెళ్తే సంత నూతలపాడు మండలం మంచికలపాడు గ్రామానికి చెందిన కట్టా కోటయ్య, కట్టాపోలయ్య కట్టా నాగేంద్రమ్మ, నాగులూరి అంజమ్మ, నాగులూరి కోటయ్య, నాగులూరి నాగమ్మ, కట్టా ఈశ్వరమ్మ వీరందరూ కొత్తపట్నం తన బంధువుల వద్దకు వచ్చి తిరిగి ఒంగోలు వెళ్లే సమయంలో తాళ్లూరు మండలం గంగవరం నుండి ట్రాక్టర్ వేరుశనగ కాయలు 71 బస్తాలు వేసుకొని వస్తున్నారు. బుధవారం సాయంత్రం ఐదున్నర గంటలకు ట్రాక్టర్ రెండు ఢీకొనటంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఆరుగురుకు తీవ్ర గాయాలయ్యాయి. ట్రాక్టర్ ఢీకొనటంతోటి ఆటో మూడు పోర్లీకింతలు పడి నట్లు స్థానికులు తెలియజేశారు. వీరికి తీవ్ర రక్తస్రావం కావడంతో హుటా హుటిన పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకొని 108కు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో స్థానిక రిమ్స్ హాస్పటల్‌కు మెరుగైన వైద్యం కోసం తరలించారు. వీరిలో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఎస్సై బి. సాంబశివరావు తెలిపారు. కేసును దర్యాప్తు చేసి విచారిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

## ప్రకృతి పంట కొనుగోలుకు ఫ్రూట్ సంస్థ ముందంజ

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: రైతు సాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ పకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సుభాషిని ఆధ్వర్యంలో పకృతి వ్యవసాయము పద్ధతిలలో వేరుశనగ పంట సాగు చేసే రైతులతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఇందులో పకృతి పద్ధతిలో పండించిన వేరుశనగ పంటను మంచి గిట్టు బాటు ధరకు కొనుగోలు చేయడం కోసం అహ్మదాబాద్ నుంచి వచ్చిన ఫ్రూట్స్ టెక్నాలజీ అనే సంస్థ వారు మొదటగా 100 ఏకరాలలో పకృతి వ్యవసాయమ పద్ధతిలలో సాగు చేస్తున్న పంటలను కొనుగోలు చేయడం జరుగుతుందని సంస్థ ప్రతి నిధులు అయిన అనంత కుమార్ శర్మ, షిఫాలికా జోషి తెలియజేశారు. పకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సుభాషిని మాట్లాడుతూ రైతులు అందురు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అంతే కాకుండా ఇలాంటి సంస్థ ద్వారా మంచి గిట్టుబాటు ధర ఇచ్చి తీసు కునే చాలా సంస్థలు ముందుకు రావడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ ప్రతినిధులు విజయ్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ మోహన్ రెడ్డి, పకృతి వ్యవసాయ రైతులు, సిబ్బంది వికాస్ రెడ్డి,మహేష్ రెడ్డి, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏ.కే.యూ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్‌గా డా. హర్ష ప్రీతం దేవ్‌కుమార్

### అధ్యాపక బృందం అభినందనలు వెల్లువ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రకేసరి విశ్వ విద్యాలయం నందు ఎన్.ఎస్ .ఎస్. విభాగం కో ఆర్డినేటర్‌గా అదే విశ్వ విద్యాలయంలో సోషల్ వర్క్ విభాగంలో సహాయక ఆచార్య నిగా పని చేస్తున్న డాక్టర్ మండే. హర్ష ప్రీతం దేవ్ కుమార్‌ను నియమిస్తూ



యూనివర్సిటీ ఉప కులపతి ప్రొఫె సర్ ఎం.అంజిరెడ్డి బుధవారం ఉత్తర్వు లను జారీచేశారు. విశ్వవిద్యాలయంస్థాయిలో భాధ్యతాయుతమైన ఎన్. ఎస్.ఎస్. పూర్తిస్థాయి కో ఆర్డినేటర్‌గా తనను నియమించిన ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ మారెడ్డి.అంజి రెడ్డి, రిజ స్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబులకు ఆయన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలి పారు. ఈ సందర్భంగా ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం ఎన్.ఎస్.ఎస్. విభా గపు కో ఆర్డినేటర్‌గా నియమింపబడిన డాక్టర్ హర్షప్రీతం దేవ్ కుమార్‌ను యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. రాజమోహన్, వైస్ ప్రిన్సి పాల్ డాక్టర్ ఎన్.నిర్మల మణి, సహాయక ఆచార్యులు డాక్టర్ పి. వెంకట రావు, డాక్టర్ ఆర్. శ్రీనివాసులు, డాక్టర్ ఎన్. సురేష్‌లతో బాటు పలువురు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

## జగన్ సర్కార్ నిర్లక్ష్యం వీడాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్: అంగన్వాడీలకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలని యస్.డబ్ల్యు.యఫ్. రీజియన్ ప్రధాన కార్యదర్శి పి. శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమ్మె పట్ల రాష్ట్రప్రభుత్వం మొండివైఖరి విడనాడాలని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద 24 గంటల నిరవధిక రిలే నిరాహారదీక్షలు 5వ రోజు శిబిరాన్ని శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ దీక్షలో వెలిగండ్ల ప్రాజెక్టు నుంచి 10 మంది దీక్షల్లో కూర్చున్నారు.ఈ దీక్షా శిబిరానికి అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ అధ్యక్షత వహించగా శ్రీనివాసరావు ప్రారంభిస్తూ అంగన్వాడీలు కనీసం వేతనం ఇవ్వాలని 30 రోజులుగా పోరాడుతుంటే ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందన్నారు. సిపిఐ(యం.యల్.)రెడ్ స్టార్ జిల్లాకార్యదర్శి బఈమవరపు సుబ్బారావు, సిఐటియు జిల్లాఉపాధ్యక్షులు జి.వి.కొండారెడ్డిలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి యం.రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు జి.వి. కొండారెడ్డి, జిల్లా కార్యదర్శులు పి.కల్పన, టి. మహేష్ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఒంగోలు ప్రాజెక్ట్ నాయకులు సుబ్బమ్మ, ప్రశాంతి, హేమీమా, నిర్మల పాల్గొన్నారు.

## జగన్ నిర్ణయాలు.. కోటలు బద్దలు!!

మొదటి పేజీ తరువాయి సూచించింది. ఇదే సమయంలో ఒంగోలు ఎంపిగా మాగుంటకు అవకాశం ఇవ్వమని కచ్చితంగా తేల్చేసింది. అయితే బాలినేని మాగుంట పోటీ చేయకుండా తాను పోటీ చేయనని అధిష్టానంపై ధిక్కారస్వరం పెంచారు. ఈ క్రమంలో మరోసారి ఒంగోలు ఎంపి వ్యవ హారంపై చర్చించేందుకు వెళ్లిన బాలినేనికి తాజాగా మరోషాక్ తగిలింది. ఒంగోలు ఎంపిగా మాగుంటకు అవకాశం ఇచ్చే విషయంలో చర్చించేం దుకు హైదరాబాద్‌లో ఉన్న బాలినేనిని విజయవాడకు విజయసాయిరెడ్డి పిలిపించారు. ఈ క్రమంలో బాలినేని, మాగుంటతో ఐప్యాక్ ప్రతినిధులు సమావేశం అయ్యారు. ఇదే సమయంలో బాలినేని మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, దర్శి నియోజకవర్గాలలో తాను చెప్పిన వ్యక్తులకు అవకాశం ఇవ్వాలని పట్టుబట్టారు. వీటితో పాటు తాను తొలి నుంచి అడుగుతున్న 25 వేల ఇళ్లపట్టాలపై ఎలాంటి నిర్ణయం రాకపోవడంతో ఐప్యాక్, విజయసాయిరెడ్డితో కాకుండా సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలవాలని బాలినేని నిర్ణయించుకున్నారు. అయితే సీఎం అపాయింట్ మెంట్ లభించకపోవడంతో గత మూడు రోజుల నుంచి విజయవాడలోనే ఉంటూ ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని పలు నియోజకవర్గాల నాయకులతో సమావేశాలు నిర్వహించారు. చిట్టచివరగా బాలినేనిని కలిసేందుకు సీఎం విముఖత చూపడంతో ఆయనకు అపాయింట్‌మెంట్ లభించకపోవడంతో మరో సారి బాలినేని తాను చెప్పిన అంశాలపై స్పష్టత వస్తేనే సీఎంను కలుస్తానని విజయసాయిరెడ్డికి తెలిపి హైదరాబాద్‌కు వెళ్లిపోయారు. దీంతో బాలినేని తీరుపై సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సుముఖంగా లేనందు వలనే బాలినేని కలిసేందుకు అవకాశం ఇవ్వలేదని టిక్కెట్ వ్యవహారంతో పాటు బాలినేని అండతో ముందుకు వెళ్లిన ఒంగోలు ఎంపి మాగుంటకు టిక్కెట్ కూడా కష్టమనే భావన తలెత్తుతోంది. ఉమ్మడి ప్రకాశం రాజకీయాల్లో చక్రం తిప్పిన బాలినేని, మాగుంట రాజకీయ భవిష్యత్తు సందిగ్ధంలో పడింది. వీటితో పాటు ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని పలు నియోజవర్గాలలో ఎవరిని పోటీలో ఉంచాలనే విషయంలోనూ వైకాపా అధిష్టానం పునరాలోచనలో పడినట్లు సమాచారం. దర్శిలో బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి టిక్కెట్ ఆశిస్తుండగా సిట్టింగ్ ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ తాను ఇక్కడ నుంచే పోటీ చేస్తానని సిఎంవోకు తెలిపారు. అదే విధంగా గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఇప్పటికే తాను పోటీ చేయనని ప్రకటించిన నేపథ్యంలో బాలినేనిని గిద్దలూరు నుంచి పోటీ చేయించాలని భావించిన బాలినేని ధిక్కార స్వరంతో గిద్దలూరు పరిస్థితి అయోమయంలో పడింది. మార్కా పురంలో జంకె వెంకటరెడ్డిని పోటీలో ఉంచాలని సర్వం సిద్ధం చేసినప్పటికి సిట్టింగ్ ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి తిరుగుబావుటా ఎగురవేస్తారనే భయం అధిష్టానాన్ని వెంటాడుతోంది.

**ఇరకాటంలో మహీధర్‌రెడ్డి...**

కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి పరిస్థితి కూడా ఇరకాటంలోనే ఉంది. కందుకూరులో బీసీ వర్గంలోని యాదవ సామా జికవర్గానికి చెందిన వ్యక్తిని పోటీ చేయించాలని వైకాపా అధిష్టానం నిర్ణయించిన తరుణంలో సిట్టింగ్ ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డికి టిక్కెట్‌ను అధి ష్టానం నిరాకరించి షాక్ ఇచ్చింది. కందుకూరులో యాదవ సామాజిక వర్గానికి చెందిన నాయకుడికి ఇన్‌చార్జ్ బాధ్యతలు ఇచ్చే క్రమంలో పలువురి పేర్లు పరిశీలనకు వచ్చినా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాజీ మంత్రి అనిల్‌కుమార్‌యాదవ్, కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌ను పోటీలో ఉంచాలని భావిస్తున్నారు. బుర్రాకు కందుకూరు బాధ్యతలు అప్పగించేలా చర్చించారు కానీ బుర్రా కందుకూరు వెళ్లేందుకు సుముఖంగా లేనప్పటికీ సిఎం జగన్ మోహన్‌రెడ్డి కచ్చితంగా కందుకూరు నుంచి పోటీ చేయాలని చెప్పడంతో కందుకూరులో అభ్యర్థి మార్పు ఖాయమైంది. ఇలా ఉమ్మడి ప్రకాశంలో రాజకీయ ఉద్దండులుగా చెలామణి అయిన వారికి సీఎం జగన్ షాక్ ఇచ్చి తనకు నమ్మినబంటులా ఉండే వారిని బరిలోకి దించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

మొదటి పేజీ తరువాయి పూర్తయ్యేంత వరకు అగ్నిమాపక, వైద్య సదుపాయాలను అందుబాటులో ఉంచాలని చెప్పారు. వీక్షకులకు, పాల్గొన్నవారికి తాగునీరు, స్నాక్స్ సరఫరా చేయడంలో ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా చూడాలని అన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు మొదలుకొని కలెక్టరేట్ వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో గణతంత్రదిన వేడుకలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

## కంకణాల రాములమ్మకు విక్టర్ ప్రసాద్ ఘన నివాళి

ఒంగోలు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడు మండలం మంగమూరు గ్రామంలో ఈ నెల 4న అనారోగ్యంతో మరణించిన కంకణాల రాములమ్మ పెద్ద కర్మకు వారి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు బుధవారం ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమీషన్ చైర్మన్ మారుముడి విక్టర్ ప్రసాద్ విజయవాడ నుండి మంగమూరు గ్రామమునకు విచ్చేసి ముందుగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళి అర్పించారు. తరువాత కంకణాల రాములమ్మకు నివాళి అర్పించి వారి సేవలను కొనియాడి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి దళితులకు ఎస్సీ కమీషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపి తిరుగు ప్రయాణంలో విజయవాడ బయలుదేరి వెళ్లారు.

ఈ కార్యక్రమంలో జైభీం వాయిస్ నాయకులు కంకణాల ఆంజనేయులు, బల్లికురవ వెంకట్, కంకణాల నాగరాజు, కొండసింగు రాజు, కంకణాల సురేష్, వి.సి.కె పార్టీ నాయకులు మిదసల ఆది నారాయణ, బుడ్డకోటి, చైతన్య ప్రసాద్, కృష్ణారావు, కంకణాల బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్రతో క్రీడారంగం అభివృద్ధి



సి.యస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహ నరెడ్డి క్రీడారంగాన్ని అభివృద్ధి చేయాలని గ్రామీణస్థాయిలో ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించాలని లక్ష్యంతో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టిన ట్లు వైసీపి టిఆర్‌యుసి జిల్లాఅధ్యక్షుడు మేకల చినతిరపతయ్య యాదవ్, అధి కారులు, నాయకులు అన్నారు. బుధవా రం సి.ఎస్.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానం లో గ్రామసచి వాలయంల పరిధిలో రాణించి మండల స్థాయిలో జరుగు ఆడుదాం ఆంధ్ర క్రీడలను అధికారులు, నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు వురు మాట్లాడుతూ గ్రామాలలో క్రీడాకా రుల ప్రతిభను వెలికితీసి సచివాలయం పరిధిలో అధికారులు గ్రామస్థులు క్రీడా కారులు పాల్గొనే విధంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం పేరుతో ఆరురం గాల క్రీడాపోటీలను నిర్వహించి మం డలస్థాయి క్రీడలకు ఎంపికైన జట్లుకు పోటీలు నిర్వహిస్తున్నట్లు క్రీడాకారులు ప్రభుత్వ సిబ్బంది సమన్వయంతో ఐకమత్యంగా స్నేహపూర్వకంగా ఆడుకో వాలని ఉత్తమ ప్రతిభ కనబరచి నియోజకవర్గస్థాయికి ఎంపికై రాణి ంచాలని మన మండలాన్ని జిల్లా స్థాయి లో గుర్తింపు తీసుకువచ్చి ఆదర్శంగా నిలవాలని గెలుపు ఓటములను సమాన స్థాయిలో తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యంపిడీఓ రామ చంద్రరావు, తహశీల్దార్ షేక్ నాగుల్ మీరా, జిల్లా వైసీపి కార్మికసంఘం అధ్యక్షుడు మేకల చినతిరపతయ్య యాదవ్ (బాలు), మండల జెసియస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, నాయ కులు దుగ్గిరెడ్డి జయరెడ్డి, బోయినజానీ, రాగసాని పుల్లయ్య, సచివాలయం సిబ్బంది, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## 30 రోజులకు చేరిన అంగన్వాడీల సమ్మె



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన సమ్మె బుధవారం నాటికి 30 రోజులకు చేరుకుంది.మండల కేంద్రమైన భట్టిప్రోలు తహసీల్దారు కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు 30 అంకె నమూనా ఆకారంలో కూర్చుని నిరసన వ్యక్తం చేశారు.ఈ సంధ్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలకు జీవో ప్రకారం వేతనం ఇచ్చే వరకు సమ్మెను కొనసాగిస్తామని అవసరమైతే కోర్టుకైనా వెళతామే తప్ప విధులకు హాజరు కాబోమని తెలిపారు.ఇచ్చిన హామీలను నెరవేర్చమని కోరితే దయా దాక్షిణ్యాలు లేకుండా నాయకులు ఇష్టాను రీతిగా మాట్లాడుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వచ్చే ఎన్నికలకు అంగన్ వాడి కుటుంబా ల ఓటు తో జగనన్నకు పనిలేదా అని వారు ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూని యన్ నాయకులు రమాదేవి,సూర్యలక్ష్మి, గృహలక్ష్మి, వర్కర్లు,హెల్పర్లు వాణి,రత్నకుమారి, చెల్లమ్మ,మమత, రజిత పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను వెలికి తెచ్చేందుకే "ఆడుదాం ఆంధ్రా"



నగరం, మేజర్‌న్యూస్ : విద్యార్థులు ఆటలతోనే మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని, అందుకే గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారులను వెలుగులోకి తెచ్చేందుకే "ఆడుదాం ఆంధ్రా" కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టారని ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని ధూళిపూడి టిబి హైస్కూలులో ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి ఆటల పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. తొలుత క్రీడాకారులను ఎంపీపీ శ్రీకృష్ణయ్య, సర్పంచ్ కురగంటి హేమామృతం-ఆనంద్‌లు పరిచయం చేసికొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మద్ది సత్యనారాయణ, నగరం పీఏసీఎస్ చైర్‌పర్సన్ మత్తి రవికుమార్, పిఇటి కృష్ణమూర్తి, తాడివాక అనిల్‌కుమార్, ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ జనాభాలో 60 కోట్ల మంది హిందీ భాష మాట్లాడుతున్నారు



నగరం, మేజర్‌న్యూస్ : భారత దేశంలో 60 కోట్ల మంది హిందీ భాష మాట్లాడుతున్నారని, 176 అంతర్ రాష్ట్ర విద్యాలయాల్లో హిందీ బోధన నిరంతరం జరుపుతున్నారని స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల హిందీ శాఖాధిపతి వేముల వెంకటజయలక్ష్మి అన్నారు. బుధవారం కళాశాల కంప్యూటర్ సెమినార్ హాలులో విశ్వ హిందీ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ జాతీయ భాష హిందీని ప్రతి ఒక్కరూ సులభంగా నేర్చుకోవచ్చన్నారు. వైస్ ప్రిన్సిపల్ పి. వెంకటనారాయణ మాట్లాడుతూ భవిష్యత్‌లో హిందీ భాష నేర్చుకుంటే అన్ని రంగాల్లో మంచి ఉపాధి లభిస్తుందన్నారు. ద్వితీయ భాష హిందీని ఎంచుకున్న కళాశాల విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి, ఉపాధ్యాయులు ప్రసన్నబాబు, విష్ణువర్ధనరావు, డాక్టర్ పి. శ్రీనివాసరావు, డాక్టర్ వేదాల కళ్యాణి, ఆషా, బాలాజీ, కోకిల, అనూరాధ, అనూష, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫాతిమ బేగం జయంతి పురస్కరించుకొని విశ్రాంత ఉపాధ్యాయులకు సన్మానం



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్ : ఎస్ టి యు బాపట్ల జిల్లా కార్యాలయం నందు భారతదేశంలోని మొట్ట మొదటి ముస్లిం ఉపాధ్యాయురాలు ఫాతిమ బేగం. షేక్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా 2002లో రిటైర్ అయినటువంటి షేక్ మెహరున్నిసా టీచర్ (హిందూ అయిడెడ్ ప్రైమరి స్కూల్, జమ్మిధార్ పేట) లో సన్మానించడం జరిగింది. దీనిలో భాగంగా ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివాస్ మాట్లాడుతూ ఎప్పుడో 200సంవత్సరాల క్రితం అణగారిన బడుగు బలహీన వర్గాల పిల్లల విద్య కోసం ముఖ్యంగా బాలికల విద్య కోసం జ్యోతిరావుపూలే, సావిత్రిబాయ్ పూలే తో కలిసి ఉద్యమంలోకి రంగప్రవేశం చేసిందని. కాని ఎవరికి తెలియని విషయం 1848 పూలే దంపతులు స్థాపించిన స్కూల్ కి తన ఇంటినే పాఠశాలగా మార్చిన ధీరురాలు షేక్ ఫాతిమా అని,ఆ రోజులలో మహిళలు బయటకు రావడానికి ఇష్టపడని సమాజంలో ఒక ముస్లింగా జీవితం సాగిస్తూ తన అన్న ఆసిఫ్ తో కలిసి స్త్రీ విద్య కోసం పాటుపడిన్నారు. అంతేకాకుండా సమాజానికి తలవంచకుండా స్త్రీ విద్య మనుగడ కోసం తన జీవితాని అంకితం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా రావూరి నరసింహ వర్మ తెలుగు సాహితీ భారతి అధ్యక్షులు,షేక్ ఆదం షఫీ సాహితీ భారతి ట్రెసరర్, షేక్ పీర్ సాహెబ్ 6వ వార్డు కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 512 రద్దు చేసే వరకు పోరాటం ఆగదు: బీమా లీలా కృష్ణ



బాపట్ల టౌన్ మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం హడావిడిగా ప్రవేశపెట్టిన భూమి హక్కుల యాజమాన్య చట్టమ జీ. ఓ. నెం. 512ను రద్దు పరచాలని బార్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన కార్యక్రమాలలో భాగంగా బాపట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిలే నిరాహ రదీక్షలు ప్రారంభమయ్యాయి. స్థానిక పాత బస్టాండ్ వద్ద బుధవారం ప్రారంభమైన రిలే నిరాహారదీక్షలలో సీనియర్ న్యాయవాదులు పులిపాక రఘురామ్, జడ్. భాషా, దేవరపల్లి ఫిలిప్, బెజ్జం వెంకటేశ్వర్లు, నల్లమోతు సుబ్బారావు, గోపీక్రిష్ణ, బండి రామ్మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిలే నిరాహ రదీక్షలో పాల్గొన్న న్యాయవాదులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూమి హక్కుల చట్టం లోపభూయిష్టంగా ఉందని, ఈ చట్టం ద్వారా పేద ప్రజలు తీవ్రంగా నష్టపోయే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చట్టం ప్రవేశపెట్టిన నిబంధనలలో ఎటువంటి అర్హతలు కలిగిన వ్యక్తిని నియమిస్తారో టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారిగా నియమిస్తారో కూడా జీ. ఓ. లో వివరించలేదని అన్నారు. అదేవిధంగా ఒక ఆస్తి కలిగిన వ్యక్తి మరణిస్తే ఆ ఆస్తికి వారసులను కూడా ప్రభుత్వం వారే నిర్ధారిస్తాననటం శోచనీయమన్నారు. ఈ చట్టం సామాన్య ప్రజలను ఎన్నో ఇబ్బందులకు గురిచేసే చట్టంగా ఉందని, దీనిని ప్రభుత్వం రద్దు చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు పాల్గొని ప్రజలను తమవంతు చైతన్యపరిచారు.

## ఘనంగా రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ పుట్టిన రోజు వేడుక



నగరం, మేజర్‌న్యూస్ : రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ పుట్టిన రోజు సందర్భంగా ఘనంగా వేడుక చేసికొన్నారు. ఈ ప్రాంతం నుంచి వందలాదిగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఊరేగింపుగా రేపల్లె చేరుకు న్నారు. ముందుగా నగరం మెయిన్ సెంటర్లో కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. నగరం, చెరుకుపల్లి మండలాలకు చెందిన జనసేన, తెలుగుదేశం పార్టీల నాయకులు, కార్యకర్తలు కార్లు, ద్విచక్ర వాహనాల్లో ఆనందోత్సాహలు, కేరింతలతో అనగాని సత్యప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపేందుకు రేపల్లె తరలి వెళ్ళారు. కాగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చింతల సుబ్బారావు ఆధ్వర్యంలో మండలంలోని మీసాల వారిపాలెంలో అనగాని సత్యప్రసాద్ పుట్టిన సందర్భంగా కేక్ కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో చింతల సుబ్బయ్య, ఆళ్ళ పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు పంపిణీ



నగరం, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని బెల్లంవారి పాలెం, న్యూ అంబేడ్కర్‌నగర్‌లలో వికిసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా అర్హులైన వారికి ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. బుధవారం న్యూ అంబేడ్కర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కోలాటం మరియమ్మ, కర్రా ఏలియా, కర్రా కుమారి, కర్రా బుల్లెమ్మలకు ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు అందజేశారు. మిగిలిన వారికి ఆయా వాలంటీర్ల ద్వారా అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో న్యూ అంబేడ్కర్‌నగర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ కర్రా శేషయ్య, స్పెషల్ ఆఫీసర్ రామ్‌ప్రసాద్, బీజేపీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్‌రాజు, ధూళిపూడి పిహెచ్‌సి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బాబురావు, సచివాలయ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై అవగాహన



నగరం, మేజర్‌న్యూస్: ఓటు హక్కుతోనే మంచి పాలకులను ఎన్నుకోవచ్చని మండల తహశీల్దారు ఎం. ప్రమీల అన్నారు. బుధవారం మండల పరిధిలోని పెదపల్లి, చినమట్లపూడి గ్రామాల్లోని ఓటర్లకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పరితీరును వివరించి, ఓటు వేసే విధానంపై ఓటర్లకు ఆమె అవగాహన కల్పించారు. ఆయా గ్రామాల బిఎల్ఓ లు, సచివాలయ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వివేక పాస్టర్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్ : బాపట్ల పట్టణం సూర్యలంక రోడ్ లోని వివేక పాస్టర్ స్కూల్లో బుధవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పొంగళ్ళు పొంగించి, విద్యార్థులు పూజలు చేశారు. తెలుగు పండిత్ బెజవాడ వెంకటేశ్వర్లు విద్యార్థిని విద్యార్థులకు ఆశీస్సులు అందించి పిల్లలకు భోగి పళ్ళు పోశారు. ముగ్గులు పోటీలు నిర్వహించారు తదనంతరం జరిగిన గంగిరెద్దుల విన్యాసాలు అందరినీ విశేషంగా ఆకర్షించాయి. ఈ వేడుకల్లో ప్రిన్సిపాల్ మోహన్ బాబు, ఉపాధ్యాయులు సురేష్, శ్రీనివాసరావు, సైదా, ఆఫీస్ ఇంచార్జ్ శ్రీనివాస్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# జగన్ పాలనలో రాష్ట్రంలో సంక్షోభం: ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో సంక్షోభం నెలకొందని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి వైసీపీ సర్కార్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబుష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని కొండపేట గ్రామంలో పర్యటించి ఇంటింటికి తిరిగి టీడీపీ జనసేనల ఉమ్మడి మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు, మహిళలకు వివరించారు. అనంతరం గ్రామ సభలో మాట్లాడుతూ నాడు తెలుగుదేశం హయాంలో రాష్ట్రంలో సంక్షేమాన్ని అందిస్తే నేడు జగన్ రెడ్డి సంక్షోభాన్ని మిగిల్చాడన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యమని రాబోయే ఎన్నికల్లో టీడీపీ జనసేన ల ఉమ్మడి ప్రభుత్వానికో మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, మాజీ కౌన్సిలర్ మండ్ల శ్రీనివాసులు, ఏ.వెంకటేశ్వర్లు, పి వెంకట రమణ, పి శ్రీను, ఎం.నడి పిలింగయ్య, ఆటో శ్రీను, పెద్ద లింగయ్య, మహబూబ్ బాషా, ఎన్. రామయ్య, చిన్న రంగస్వామి, పిచ్చయ్య, టీడీపీ పార్లమెంట్ నాయకులు, మైనా రిటీ నాయకులు, కాపు నాయకులు, బీసీ నాయకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహనీయుల విగ్రహాలకు శంఖుస్థాపన



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గంలోని వెలిగండ్ల మండలం మొగులూరు గ్రామంలో మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ప్రతి గ్రామంలో కమిటీలు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జెండాలు ఎగురవేయాలని పిలుపుమేరకు కనిగిరి ఎమ్మార్పీఎస్ నాయకులు జేపీ రాజ్ మాదిగ వెలిగండ్ల మండల అధ్యక్షుడు గూడూరు శేఖర్ మాదిగ, సి.ఎస్.పురం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గూడూరు చార్లెస్ మాదిగ, మొగులూరు ఎంఆర్పిఎస్ అధ్యక్షులు గుంటగాని సైమాన్ మాదిగ, ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు వేమవరపు వెంకటయ్య మాదిగ గ్రామస్తుల సహకారంతో వీరి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండా బస్ షెల్టర్ జ్యోతిరావు పూలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగజీవన్ రావు మహనీయుల విగ్రహాల నిమిత్తం ఏర్పాటు చేయమని గ్రామ పెద్ద కర్నాటి వెంకటరెడ్డిని నారాయణ రెడ్డిని అడుగగా వెను వెంటనే ఆయన స్పందించి మందకృష్ణ మాదిగ నాయకుడు మీద ఎనలేని గౌరవం మాకు ఉన్నదని తన సమాజం నీకే కాకుండా దేశంలో ఉన్న బడుగు బల హీన వర్గాల అగ్రకుల నిరుపేదల వైపు ఎన్నంటి ఉం టాడు. ఆయన కోసం ఈ వీటిని నిర్మించడానికి ముం దుకు రావడం మందకృష్ణ మాదిగ తరపున గ్రామస్తులం దరూ వారికి ఉద్యమాభివందనాలు తెలియజేయడం జరిగినది.

## 30వ రోజు అంగనవాడీల సమ్మె



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఒక సంస్థలో పనిచేసే కార్మికులకు సర్వీస్ నిబంధనలు ఉన్నాయి. పదిహేను రకాల పనులు చేస్తున్నారు. 8 గంటలు కనీసం పనిలో ఉంటున్నారు. సర్వీస్ నిబంధన ప్రకారం పనిచేసే అంగన్వాడీలందరూ చట్ట ప్రకారం కార్మికులే అని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ముక్కు మహాలక్ష్మమ్మ అన్నారు. బుధవారం 30వ రోజు సమ్మెలో ప్రభుత్వం దిగి రాలేదని పెళ్లి జంటలతో నిరసన కార్యక్రమం జరిగినది. ఈ సమ్మెలో సిఐటియు నాయకులు రాయల మాలకొండయ్య పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాలు చెప్పినట్లు వేతనాలు గౌరవ వేతన మరో పేరు పెట్టిన అది వేతనమే అవుతుంది కనుక ఐసిడిఎస్‌లో పనిచేస్తున్న అంగన్వాడీలందరూ కార్మికులుగానే గుర్తించాలని కార్మికులకు వచ్చే అన్ని హక్కులు వీరికి ఉంటాయని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని కార్మికులుగా గుర్తించబడిన వారికి ఆయా చట్టాల ప్రకారం ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ, వగైరా హక్కులు అన్ని వర్తిస్తాయని కనుక అంగన్వాడీ కార్మికులు గ్రాడ్యుటికి వర్తించుద్దని అన్నారు. అంగన్వాడీలు దాదాపుగా 14 రకాలుగా సేవలు అందిస్తున్నారని వారిని ప్రభుత్వం గుర్తించటంలో లోపం జరుగుతుందని ఇప్పటికైనా ప్రభుత్వము చర్చలకు పిలిచి వారి సమస్యలు పరిష్కరిస్తారని వారన్నారు. ఈ కార్యక్రమంలో సోము వెంకట శ్రీలక్ష్మి, పద్మావతి, వెంకటలక్ష్మి, సలోమి, గుజ్జుల నాగేంద్రమ్మ, సీతారాములు, జ్యోతి, భాగ్యలక్ష్మి, రమాదేవి, వీరితోపాటు ఈనే నాయకులు పెద్దక్క, సిహెచ్ రఫియా, వర్కర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొన్నారు.

## ముత్తుముల సమక్షంలో మైనార్టీ కుటుంబాలు టీడీపీ తీర్థం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో కంభం పట్టణానికి చెందిన షేక్ అల్లా బకాష్ ఆధ్వర్యంలో కోనేటి వీధికి చెందిన ముస్లిం మైనార్టీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీని వీడి టీడీపీలో చేరిన షేక్ రసూల్, షేక్, అబ్దుల్ రెహమాన్, షేక్ అబ్దుల్ కలాం, షేక్ బాషా, షేక్ గఫార్, బాషా, షేక్షా, ఖాసీం వలి, ముస్తాఫా, సుభాని, రజాక్, బాబు, సయ్యద్ రసూల్, పఠాన్ ఖాన్, ఖాసీం వలి, సలీం, ఫరీద్, కరీముల్లా, ప్రతాప్, అబ్దుల్ కలాం, రాము సాగర్, రంగారావు, జస్వంత్, సూరి, చిన్న, విష్ణు, టీడీపీ మండల అధ్యక్షులు తోట శ్రీను, ప్రధాన కార్యదర్శి ఆరెపల్లి మల్లిఖార్జున, షేక్ జిలాని, షేక్ అబ్దుల్ ఫజల్ మరియు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోమలిలో పింఛన్దారులకు దుప్పట్లు పంపిణీ



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని కోమలి గ్రామంలో కోన చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక గ్రామ సచివాలయం వద్ద సామాజిక పెన్షన్ దారులకు బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్నిగ్రామ సర్పంచ్ శ్యామల నాగిరెడ్డి బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరిటాల యువసేన నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



రేపల్లె, మేజర్‌న్యూస్: పరిటాల యువసేన నాయకులు దండమూడి ధరణి కుమార్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను బుధవారం టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జోన్ 4 ఇంచార్జ్, స్థానిక ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆవిష్కరించారు.

## టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు



చెరుకుపల్లి, మేజర్ న్యూస్: స్థానిక లక్ష్మీ వ్యూవర్స్ కాలనీకు చెందిన వైసిపి నాయకులు ఆకురాతి కోటేశ్వరరావుకు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన చెరుకుపల్లి టౌన్ టిడిపి అధ్యక్షుడు నాగులు పున్నారావు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు, దివి శ్రీనివాసరావు, కందుల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చౌర్యం చేస్తే చట్టరీత్యా నేరం



కర్లపాలెం,మేజర్‌న్యూస్:విద్యుత్ చౌర్యం చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని బాపట్ల ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్ గువ్వల ఆంజనేయులు అన్నారు. కర్లపా లెం మండలంలో విద్యుత్ సర్వీసుల ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనే యులు మాట్లాడుతూ కర్లపాలెం మండలం 3300 విద్యుత్ సర్వీసులను తనిఖీలు నిర్వహించమ న్నారు.మేటర్ లేకుండా విద్యుత్ చౌర్యం ,పి ఓ ఈ ,మాల్ ప్రాక్టీసు ,అడిషనల్ లోడ్స్ వాడుతున్న వారిపై 97 కేసులు నమోదు చేసి 4,54,000 లక్షలు అపరాధ రుసుము విధించామన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.హరిప్రసాద్ ,చెరుకుపల్లి, పొన్నూరు ఏ డి లు,స్థానిక ఏ ఈ మల్లెల కుమార్ ,డివిజన్ ఏ ఈ లు పాల్గొన్నారు.

## శ్రీరామ్ గౌడ్ యూత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అనగాని జన్మదిన వేడుకలు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ పుట్టినరోజు వేడుకలు స్థానిక గౌడ్ పాలెం శ్రీరామ్ గౌడ్ యూత్ ఆధ్వర్యంలో భారీ కేకును కట్ చేసి గ్రామస్తులు ఘనంగా ఎమ్మెల్యే సత్యప్రసాద్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ గౌడ్ అధ్యక్షులు లచ్చి రామారావు, చెరుకుపల్లి టౌన్ టిడిపి అధ్యక్షులు నాగులు పున్నారావు, మల్లాది రామకృష్ణ, పి కుమార్ స్వామి, కందుల వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు, ఎం ఆర్ కె మూర్తి, వీరంకి వెంకట శివ, పేరం శంకర్ బాబు, సొంటి సుబ్బయ్య, వి శ్రీనివాసరావు నాగుల రామకృష్ణ, కాటూరు శ్రీహరి, వాకాసాయి, నాగుల శ్రీను, వాకా స్వామి, లచ్చి వెంకటేష్, లచ్చి సుబ్బారాయుడు, వాకా సుబ్బారాయుడు, నాగుల బాబు తదితరులుపాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: తర్లుపాడు నుండి మార్కాపురం వెళ్లే ప్రధాన రహదారిలో గల సీతానాగుల వరం గ్రామం సమీపంలో గల బ్రిడ్జి వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. మృతుడు గన్నారపు శ్రీనివాసులు (48) సంవత్సరాలు రాచర్ల మండలం తురిమెల్ల గ్రామంకు చెందిన వ్యక్తిగా గుర్తింపు, విషయం తెలుసుకున్న పోలీస్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న ఏయస్ఐ రామకృష్ణ రెడ్డి, సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

## పవన్ కళ్యాణ్‌ను కలిసిన ఏలూరి



అమరావతి, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌ను బుధవారం సాయంత్రం ఎస్ఆర్సి లేబొరేటరీస్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఇరువురు సమగ్రంగా చర్చించుకున్నట్లు తెలిసింది. ఈ భేటీలో డాక్టర్ ఏలూరి పలు అంశాలపై చేసిన విశ్లేషణ పట్ల పవన్ కళ్యాణ్ ప్రశంసించారు. అందులో భాగంగా ఫార్మా రంగం ఎదుర్కొంటున్న సమస్యల గురించి, అలాగే పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యల గురించి ముఖ్యంగా నూతన డ్రగ్స్ మ్యాను ఫ్యాక్చర్స్ ఆవశ్యకతపై పవన్ కళ్యాణ్తో చర్చించినట్లు డాక్టర్ ఏలూరి తెలిపారు. ఈ సందర్భంగా కరోనా సమయంలో డాక్టర్ ఏలూరి ఆధ్వర్యంలో ప్రజలకు అందించిన సేవలను పవన్ కళ్యాణ్ కొనియాడారు.

# ప్రజలకు అండగా 'సూర్య'

**- నేటి దినపత్రిక సూర్య నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన**

**టిడిపి ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు**



కందుకూరు,మేజర్‌న్యూస్: ప్రజలను చైతన్య పరిచిచే కథనాలతో పత్రిక రంగంలో ప్రజాదరణ పొందిన పత్రిక నేటి దిన పత్రిక సూర్య అని తెలుగుదేశం పార్టీ కందుకూరు నియోజవకర్గం ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. బుధవారం కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నేటి దినపత్రిక సూర్య నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఇంటూరి నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో పేదలు, అన్యాయానికి గురయ్యే వారికి అండగా ఉండి





ప్రజాధనాన్ని దోచుకునే వారు, నేతల ముసుగులో ప్రజలకు అన్యాయంచేసే వారిపై దృష్టి సారించి సమాజహితంకోసం కథనాలు ప్రచురించి అందరి మన్ననలు సూర్య పొందిందని నాగేశ్వరరావు అన్నారు. రాబోయే రోజుల్లోని ప్రజలకు అండగా పత్రిక ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఐటిడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, లింగసముద్రం మండల తెలుగురైతు అధ్యక్షులు మద్దెల రామారావు, ఉన్నం వీరస్వామి, సీనియర్‌స్టాఫ్ రిపోర్టర్, సూర్య కందుకూరు డివిజన్ ఆర్‌సి ఇన్‌చార్జ్ షేక్ గౌస్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలో నంద్యాల రోడ్డు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మక చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2 కార్యక్రమంలో భాగంగా చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ పద్మజ పరిశీలించి ఆరోగ్య శిబిరంలోని వైద్యులకు, వైద్య సిబ్బందికి తగిన



సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ పద్మజ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్య పరిరక్షణ కొరకు జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2 కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతం జగనన్న ఆరోగ్యశ్రీ కార్యక్రమం ఏర్పాటు చేసిందని రెండవ దశ ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలలో గ్రామీణ ప్రాంతాల కోసం 92 రకాల మందులు పట్టణ ప్రాంతాల కోసం 152రకాల మందులు కూడా సిద్ధం చేశారని వీటితోపాటు అత్యవసర వినియోగం కోసం 14 మంది వైద్య పరీక్షలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. అన్ని ఇళ్లలో దీర్ఘకాలిక రోగులు, గర్భవతులు, బాలింతలతో పాటు ప్రసవానంతరం రక్ష సేవలు అన్ని వయసుల వారి ఆరోగ్య సమస్యలకు వైద్య సేవలను అందిస్తారని ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్ సుమయ, పట్టణ ప్రాథమిక వైద్యాధికారులు, స్పెషలిస్ట్ డాక్టర్లు, హెల్త్ సూపర్వైజర్లు, ఆరోగ్య సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# కదిరి బాబురావు కళాశాల విద్యార్థుల సేవలు అభినందనీయం



సి.యస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరిబాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు జాతీయ సేవాపథకం కింద నిర్వహిస్తున్న సమాజసేవలు అభినందనీయమని సర్పంచ్ షేక్ ఖాదరబిబుజ్జి అన్నారు. బుధవారం కోవిలంపాడు సచివాలయం వద్ద జాతీయ సేవాపథకం కార్యక్రమాల ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ యన్.త్రిమూర్తులు, ఉద్యాన కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, సర్పంచ్ బుజ్జి, పలువురు మాట్లాడుతూ వ్యవసాయ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు తమవిద్యలో భాగంగా జాతీయ సేవాపథకం కింద వారం రోజులపాటు దత్తత గ్రామమైన కోవిలంపాడు పంచాయితీలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ యన్ యస్ యస్ ప్రోగ్రాం కన్వీనర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జనార్ధన్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్, పారిశుధ్య నివారణ, కలుపు మొక్కల నివారణ, వైద్యశిబిరాలు, విత్తనాలు ఎరువులు పంపిణీ, పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాల అలంకరణ తదితర కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు వ్యవసాయ విధానం అదేవిధంగా తెగుళ్లనివారణ చర్యలు పరిసరాల పరిశుభ్రత అధికదిగుబడి సాధించడానికి చేయవలసిన పనులు సమాజ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం గురించి వివరించి అవగాహన కల్పించడం అభినందనీయమని సేవా కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేసిన పంచాయితీ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, బోధనా సిబ్బంది, విద్యాసంస్థల సిబ్బంది, గ్రామస్థులు, విద్యార్థులుపాల్గొన్నారు.

# చెర్లోపల్లెలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అన్నిశాఖల అధికారులతో కలిసి ప్రజలకు వివరించడానికి చేపట్టిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర బుధవారం మండలంలోని చెర్లోపల్లె పంచాయితీలో మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం అధ్వర్యంలో



నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ కామనబోయిన రమణమ్మ, యంపిటిసి మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య ముఖ్యఅతిథులుగా పాల్గొన్న సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను డిజిటల్ మొబైల్ వ్యాన్ ద్వారా ప్రదర్శించారు. డిజిటల్ వ్యాన్ ద్వారా రైతులకు డ్రోన్ పరికరం, ఇతర పథకాలను క్షేత్రస్థాయిలో ప్రదర్శించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల క్యాలెండర్ ఆవిష్కరించి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ప్రధానమంత్రి ఉజ్వల పథకం కింద మంజూరైన గ్యాస్ పొయ్యిలు, సిలిండర్లు గ్రామసర్పంచ్ కామనబోయిన రమణమ్మ, యంపిటిసి మండల టిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య, నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కె.వి.రమణయ్య, మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం, అధికారులు భారత్ గ్యాస్ ప్రతినిధులు హరి, శ్రీను తదితరులు పలువురు లబ్ధిదారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, సచివాలయం సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలపై ఆర్పీలకు శిక్షణ

చీమకుర్తి, మేజరన్యూస్: మెప్మా కార్యాలయం నందు గౌరవ మెప్మా మిషన్ డైరెక్టర్ గుంటూరు, ప్రకాశం జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు ఎస్-ఎల్ఎఫ్, టిఎల్ఎఫ్ రిసోర్స్ పర్సన్‌లకు మెప్మా, ప్రభుత్వ పథకాలపై



ఒకరోజు పట్టణ స్థాయిలో శిక్షణ కార్యక్రమంను జరుపుటకు ఆదేశించారు. ఈ కార్యక్రమంకు ప్రకాశం జిల్లా మెప్మా జీవనోపాధుల నిపుణులు జయకుమార్, బ్యాంక్ లింకేజీ నిపుణులు రాణి పాల్గొని ఆర్పిలకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా జరిగే కార్యక్రమాలలో సామాజిక ఆధారిత వ్యవస్థలు, ఆర్థిక చేకూర్పుకు సహకారం, సుస్థిర జీవనోపాదులు, మార్కెట్ కల్పన ద్వారా వ్యాపార అభివృద్ధి. సామాజిక ఆరోగ్య వికాసం, శిక్షణలు, నవరత్నాలు, వైయస్సార్ ఆసరా, వైయస్సార్ సున్నా వడ్డీ,వైయస్సార్ చేయూత, జగనన్న తోడు, అంతర్గత అప్పులు, బ్యాంకు లింకేజీ, స్వయం ఉపాధి కార్యక్రమము, పట్టణ వీధి విక్రయదారుల చేయూత పథకం,పేదలందరికీ ఇళ్లు, మొదలగు వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి మెప్మా సిటీ మిషన్ మేనేజర్ సంపత్ కుమార్, డీఈవో ఆలూరి చిరంజీవి, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చీమలదిన్నె శ్రీకాంత్ బాబు జన్మదిన వేడుకలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చీమలదిన్నె శ్రీకాంత్ బాబు జన్మదిన సందర్భంగా ముందుగా గిద్దలూరు తెలుగుదేశం మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో కేకును కట్ చేసిన అనంతరం రేడియో భావి వద్ద గల ఆంజనేయ స్వామి దేవస్థానం నందు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి శ్రీకాంత్ బాబు పేదలకు, భక్తులకు భోజనాన్ని స్వయంగా వడ్డించారు. ఆ తరువాత ప్రాంతీయ వైద్యశాల గిద్దలూరు నందు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రక్తదాన శిబిరం నందు కొంతమంది యువకులు రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ఎస్.సూరిబాబు సూపరిండెంట్, డాక్టర్ ప్రవీణ్ కుమార్ వైద్యాధికారి రక్త నిల్వల కేంద్రం, డాక్టర్ సుధాకర్, ఆర్ఎంఒ రమణారెడ్డి, నర్సింగ్ సూపరెండెంట్ విజయలక్ష్మి, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, కొంగలవీడు సర్పంచ్ భర్త భూపాల్, ఆకుల ప్రసాదు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వై వి సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పేరం



పొదిలి,మేజర్ న్యూస్ :ఒంగోలు మాజీ పార్లమెంటు సభ్యులు, టిటిడి మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డిని తాడేపల్లి తన నివాసంలో బుధవారం జెసిఎస్, మండల సోషల్ మీడియా కన్వీనర్ పేరం సుభాష్ చంద్రబోస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

# మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి పోటీలను స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు వాయిల మస్తానమ్మ బుధవారం ప్రారంభించారు. ఈ



సందర్భంగా ఎంపీ డీఓ ఎన్.విజయ మాట్లాడుతూ సచివాలయాల్లో గెలుపొందిన క్రీడాకారులకు మండల స్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు, విద్యాశాఖాధికారి ప్రసాద్ రావు, మండల వైసిపి అధ్యక్షుడు నన్నం పోతురాజు ప్రజాప్రతినిధులు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే అనగాని జన్మదిన వేడుకలు






రేపల్లె మేజర్‌న్యూస్: రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ జన్మదిన వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి ముందుగా కార్యకర్తలు నాయకుల మధ్య కేక్ కట్ చేసి వేద పండితుల ఆశీర్వచనాలు తీసుకున్నారు.

రాష్ట్రం నలుమూలల నుంచి అనగాని అభిమానులు వేల సంఖ్యలో పాల్గొని అనగానికి శుభాకాంక్షలు తెలిపారు చరవాని ద్వారా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెమ నాయుడు, తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జాతీయ కార్యదర్శి నారా లోకేష్, పలువురు రాజకీయ ప్రముఖులు చరవాణి ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. స్థానికంగా ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, మాజీ శాసనసభ్యులు ముమ్మనేని వెంకటసుబ్బయ్య, రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన నాయకులు కార్యకర్తలు అనగానికి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వచ్చిన ప్రతి ఒక్కరికి భోజనం ఏర్పాటు చేశారు.






## చెరుకుపల్లిలో వేడుకగా...

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా మండలంలోని నలుమూలల నుండి భారీగా బైక్ ర్యాలీతో మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్దకు చేరుకొని కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేసి ఎమ్మెల్యే సత్యప్రసాద్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అక్కడనుండి 800 బైకులతో భారీ ర్యాలీగా బయలు దేరి రేపల్లి పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. బైక్ ర్యాలీ చూసి గ్రామాల్లోని జనం జై అనగాని జై జై అనగాని మా ఓటు అనగాని సత్యప్రసాద్‌కే అని నినా దాలతో హెూరెత్తిం చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీఅధ్యక్షుడు మల్లాది రామకృష్ణ, పి.కుమార్ స్వామి, నాగుల పున్నా రావు, ఎంఆర్‌కే మూర్తి, దివి రాంబాబు, వీరంకి వెంక ట శివ, కందుల వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు, అక్కల రామసుబ్బారెడ్డి, జున్ను పూర్ణ కుమార్ గౌడ్, ఉప్పాల సాంబశివరావు, కాటూరి నాగేశ్వరరావు, తాతా సీతయ్య, వి శ్రీనివాసరావు, ఈ ఊరి దుర్గాప్రసాద్, పేరం శంకర్‌బాబు, రావూరి అప్పయ్య, గాదే సాంబశివ రావు, పులి ఏడుకొండలు, ఉయ్యూరు శివకృష్ణ, రాము, లచ్చి రామారావు, కాటూరి శ్రీహరి, నాగుల రామకృష్ణ, సొంటి సుబ్బయ్య, కోటయ్య, కుంభ శివయ్య, పెద్దపల్లి లీలా కృష్ణ, దాసరి రమణ మాస్టర్, ఏమి లేని కోటయ్య స్వామి, చిరంజీవి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దుర్గారెడ్డి, దేవరకొండ వెంకటరావు పాల్గొన్నారు.






## నిజాంపట్నంలో ఎమ్మెల్యే అనగాని జన్మదిన వేడుకలు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్ : రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ జన్మదిన వేడుకలను బుధవారం మండల కేంద్రమైన నిజాంపట్నంలో జడ్పిటిసి సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు నర్రా సుబ్బయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును నిజాంపట్నం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో నర్రా సుబ్బయ్య కట్ చేసి ఎమ్మెల్యే అనగానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.నిత్యం ప్రజల శ్రేయస్సు కోరుకునే మనసున్న ప్రజా నాయకుడు ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అని కొనియాడారు.అయన జీవితంలో మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకుంటూ సంతోషంగా ఉంటూ మరిన్ని ఉన్నత పదవులను చేపట్టాలని నర్రా సుబ్బయ్య ఆకాంక్షించారు.అనంతరం టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో నర్రా సుబ్బయ్య, నిజాంపట్నం టీడీపీ నాయకులు బొమ్మిడి రామకృష్ణ బైక్ ర్యాలీగా రేపల్లెకు తరలి వెళ్లి ఎమ్మెల్యే అనగానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిజాంపట్నం టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత విగ్రహావిష్కరణకు తరలిరావాలి

**19న విజయవాడలో 125 అడుగుల డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ**

**మీడియాతో రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ ఎం. విక్టర్ ప్రసాద్**



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 125అడుగుల విగ్రహాన్ని ఈనెల 19వ తేదీన ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి విజయవాడలో పండుగ వాతావరణంలో ఆవిష్కరిస్తున్నట్లు రాష్ట్ర ఎస్.సి. కమిషన్ ఛైర్మన్ ఎం. విక్టర్ ప్రసాద్ చెప్పారు. 20 ఎకరాల విస్తీర్ణంలో రూ 400 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ విగ్రహాన్ని ఆవిష్కరించడం చారిత్రాత్మక విషయమన్నారు. బుధవారం ఒంగోలులోని ఆర్ అండ్ బిగెస్ట్ హౌస్లో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంబేద్కర్ అందరివాడని, ఒక వర్గానికి, కులానికి, మతానికో సంబంధించిన వ్యక్తి కాదని ఛైర్మన్ చెప్పారు. మహెూన్నతమైన గొప్ప రాజ్యాంగాన్ని రచించి, భారతదేశ ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, సమ న్యాయం, సౌభాతృత్వాన్ని అందించిన గొప్ప వ్యక్తి అని ఆయన కొనియాడారు. విజయవాడ నడి ఒడ్డులో ఉన్న స్వరాజ్ మైదానంలో అంబేద్కర్ విగ్రహంతో పాటు అంబేద్కర్ స్ఫూర్తి వనాన్ని, సుమారు మూడు వేల మంది కూర్చునే విధంగా మల్టీపర్పస్ కన్వెన్షన్ హాలు, మరో రెండు వేల మంది కూర్చునే విధంగా ఓపెన్ థియేటర్, అదేవిధంగా బౌద్ధ బిక్షుల కోసం ప్రత్యేకంగా హాలు నిర్మించినట్లు చెప్పారు. అందులో 10 వేల పుస్తకాలతో కూడిన గ్రంథాలయాన్ని కూడా ఏర్పాటుచేసినట్లు ఆయన వివరించారు. చూడచక్కని విధంగా పౌంటెయిన్స్, ఇతర అన్నిరకాల సదుపాయాలతో రూపొందించినట్లు చెప్పారు. ఈ విగ్రహావిష్కరణ భారతదేశ చరిత్రలో మహెూన్నతమైన సంఘటనగా విక్టర్ ప్రసాద్ అభివర్ణించారు. ఈ స్ఫూర్తివనం ప్రపంచ పర్యాటక ప్రదేశంగా ఉండేలా రూపొందించబడిందన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని నలుమూలల నుండి లక్షలాది మంది ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు.

**కలెక్టరేట్లో...**

సామాజిక న్యాయం కోసం కృషి చేసిన అంబేద్కర్ సేవలను అందరికీ తెలియజేసేలా 'జన్ భాగీ దారీ ' కార్యక్రమంలో భాగంగా ఈ నెల 9 నుంచి 18వ తేదీ వరకు కలెక్టరేట్ వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ తెలిపారు. ఈ దిశగా బుధవారం డి.ఆర్.డి.ఏ. ఆధ్వర్యంలో ప్రకాశం భవనంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించి తిలకించారు. జిల్లా కేంద్రంతోపాటు డివిజన్, మండలం, గ్రామ స్థాయి వరకు 10 రోజులపాటు పలు కార్యక్రమాలు నిర్వహించబోతున్నట్లు కలెక్టర్ చెప్పారు. అనంతరం స్పందన హాలులో విద్యా శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ అధ్వర్యంలో అంబేద్కర్ జీవిత చరిత్రను తెలియజేసేలా సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ఒంగోలు బండ్లమిట్ట బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులతో పాటు పలు ప్రైవేటు సంస్థల విద్యార్థులు, పలువురు గాయకులు, కళాకారుల ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ. పి.డి. వసుంధర, డి.పి.ఓ. నారాయణ రెడ్డి, డి.ఈ.ఓ. వి.ఎస్.సుబ్బారావు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## క్రీడలు మానస వికాసానికి దోహదం



టంగుటూరు, మేజర్‌న్యూస్: క్రీడలు మానస వికాసానికి దోహదపడతాయని కొండేపి నియోజకవర్గం ప్రత్యేక అధికారి, డిప్యూటీ కలెక్టర్ నారద ముని పేర్కొన్నారు. మండలంలోని వల్లూరు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు సందర్భంగా క్రికెట్ క్రీడ పోటీలను డిప్యూటీ కలెక్టర్ నారద ముని చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడలను ప్రతి సచివాలయం పరిధిలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ క్రీడలలో విజేతులైన వారికి గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో బహుమతులు అందజేయనున్నట్లు అని తెలిపారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమే గనుక ప్రతి ఒక్క క్రీడాకారుడు తమ నైపుణ్యంతో క్రీడలలో రాణించి విజేతలు కావాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థికి విద్య తోపాటు క్రీడలు కూడా అవసరమని నారద ముని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పున్నయ్య, ఫిజికల్ డైరెక్టర్స్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు ప్రారంభం



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం అద్దంకి నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి పాలెం హనిమిరెడ్డి ఆధ్వర్యంలో మండల స్థాయి ఆడుదాం-ఆంధ్రా క్రీడా పోటీలు ప్రారంభించారు. క్రీడా పోటీల్లో పాల్గొన్న వాళ్లను హనీ మీ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించేలా గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, ఖో-ఖో, కబడ్డీ పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల స్పెషల్ అధికారి బాల సుబ్రహ్మణ్యం, మండల నాయకులు కట్టా సుధాకర్, ఎంపిపి బడుగు శ్రీలక్ష్మి, మండల నాయకులు గుర్రం రంగారావు, ఏల్చూరి రవీంద్ర, శ్రీనువలి, శంకర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, యమ్.అశోక్, మాదాల శివన్నారాయణ, పలస నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ, ఎంపిడివో, ఎంపిటీసీలు, సర్పంచ్‌లు, వివిధ హోదాలలో ఉన్న వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ వర్కర జీవితాలతో ప్రభుత్వం ఆటలాడుకుంటోంది



నగరం, మేజర్ న్యూస్ : గత నెల రోజులుగా అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల జీవితాలతో ప్రభుత్వం ఆటలాడుకుంటుందని అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ నాయకులు పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రమైన నగరం మండల తహశీల్దారు కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె 30వ రోజుకు చేరింది. మహిళలపట్ల ప్రభుత్వానికి చులకన భావం ఉండటం సరికాదని, సమస్యలపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని వారు నినాదాలు చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు రత్నకుమారి, నళిని, రాజ్యలక్ష్మి, శివనాగులు, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి: డాక్టర్ ఉగ్ర



పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను సోషల్ మీడియా వేదికగా విస్తృతంగా ప్రచారం చేయాలని మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. టిడిపి సోషల్ మీడియా యాప్ నందు రాష్ట్ర స్థాయిలో ముందంజలో ఉండి వైసిపి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ సోషల్ మీడియా ద్వారా విసృతంగా ప్రచారం చేస్తున్న తెలుగుదేశం సోషల్ మీడియా యాక్టివ్‌గా ఉన్న సభ్యులకు అభినందనలు తెలుపుతూ తెలుగుదేశం పార్టీ కేంద్రీయ కార్యాలయం నుండి పార్టీ జెండాలను కనిగిరి నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా బుధవారం కనిగిరి టిడిపి కార్యాలయంలో టిడిపి ఫ్లాగ్ లను బహుకరించారు. తెలుగుదేశం పార్టీ అభిమానులందరూ మన టిడిపి యాప్ ను డౌన్లోడ్ చేసుకుని అందరి చేత చేయించి తెలుగుదేశం పార్టీ పథకాలు విధానాలు విసృతంగా ప్రచారం చేయించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐ టీడీపీ నియోజకవర్గ అధ్యక్షులు మార్నే నిరామకృష్ణ, ఐ టిడిపి రాష్ట్ర ఉపా ధ్యక్షులు షేక్. జంషీర్, ఐ టీడీపీ బొట్లగూడూరు కో ఆర్డినేటర్ కోటపాటి రాము, నంబుల వెంకటేశ్వర్లు, షేక్ ఖాజా రహంతుల్లా, కోమటిగుంట్ల వీర య్య, రోశయ్య, సుతారి కోటి, పాలూరి మహేంద్ర, చల్లా కిషోర్ యాదవ్, షేక్ పత్తు మస్తాన్, మూలె సత్తిరెడ్డి, షేక్. హజరత్, పునుగుపాటి వెంకటేశ్వర్లు, మండే గోపాల్ రెడ్డి, గోనా సుధాకర్, నల్లబోతుల నాగరాజు, కరణం వెంకటేశ్వర్లు, వీర బాలకృష్ణ, చలపతి, కాశయ్య, మోజస్, కరాటే యాసిన్, టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

## ఎంఇఎఫ్, ఎంఆర్పిఎస్, ఎంఎస్పి, ఎంఎస్ఎఫ్, కార్యకర్తల సమావేశం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఎన్ఎస్పి కాలనీలో సంతనూతలపాడు నియోజకవర్గం స్థాయిలో ఎంఇఎఫ్, ఎంఆర్పిఎస్, ఎంఎస్పి, ఎంఎస్ఎఫ్, కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ కార్యక్రమానికి అధ్యక్షునిగా పాలెపోగు బాబురావు వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా బొంత ఏసుదాసు, ఎన్నికల అధికారిగా ప్రకాశం జిల్లా ఎం.ఎఫ్.నాయకులు తేళ్ల జాలారావు, తాళ్లూరి శేషయ్య పాల్గొన్నారు. సంతనూతలపాడు ఎంఈఎఫ్ కమిటీ అధ్యక్షుడు జి.శేషయ్య ప్రధాన కార్యదర్శి బాబు, చీమకుర్తి మండల ఎంఎస్పి కమిటీ అధ్యక్షులు తేళ్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పాటిబండ్ల జకరయ్య, చీమకుర్తి మండల ఎంఆర్పిఎస్ కమిటీ అధ్యక్షులు జడ విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి బుట్టి సాల్మన్, చీమకుర్తి ఎమ్మార్పిఎస్ టౌన్ కమిటీ అధ్యక్షులు దొండపాటి ప్రేమ్ కుమార్, ప్రధాన కార్యదర్శి పాటిబండ్ల యువరాజు పై వారందరూ ఎంఆర్పిఎస్ అనుబంధ సంఘాల నాయకులుగా నూతనంగా ఎన్నికయ్యారు. జాతీయ ఉపాధ్యక్షులు అయినా బొంత ఏసుదాసు వీరందరి చేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో పాటిబండ్ల గంగయ్య, జనరాజు పల్లి యాకోబు, మక్కెన అబ్రహం, కొమ్ము పిచ్చి రాజు మొదలైన వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ విజయవంతం చేయాలి: ఈ ఊరు గణేష్



చెరుకుపల్లి, మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవానికి కార్యకర్తలు, అంబేద్కర్ అభిమానులు,ప్రజలు వేలాదిగా తరలిరావాలని రేపల్లె నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ డాక్టర్ ఈవూరు గణేష్ పిలుపునిచ్చారు. బుధవారం చెరుకుపల్లి మండలం గుళ్ళపల్లి గ్రామంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా విజయవాడ నడిబొడ్డున 125 అడుగుల భారీ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అంబేద్కర్ వాదుల ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఈనెల 19 తేదీన సీఎం జగన్ ప్రారంభిస్తారన్నారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే ఈరోజు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు పాలనలో భాగస్వాములై వివిధ పదవులలో రాజ్యాధికారం చేపట్టారన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో, ఆయన కల్పించిన అవకాశాలతో తాను ఎంబిబిఎస్ చదివి డాక్టర్ గా ఈ ప్రాంత ప్రజలకు సేవ చేస్తున్నానని డాక్టర్ గణేష్ తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ మహా ఉద్యమంలా చేపట్టిన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రజలు తరలిరావాలని డాక్టర్ గణేష్ కోరారు.

## ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలు



సూరేపల్లి(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలలో భాగంగా మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర పోటీలు భట్టిప్రోలు మండలంలో ఘనంగా బుధవారం ప్రారంభమయ్యాయి.ప్రారంభోత్సవ క్రీడలకు ముఖ్య అతిథులుగా ఎంపీపీ దావూరి వెంకట లలిత మల్లేశ్వర రావు,జడ్పిటిసి టి.ఉదయభాస్కరి బాలాజీలు పాల్గొన్నారు.సూరేపల్లి వి పి అండ్ జి ఎస్ ఎం హైస్కూల్ మరియు ఐలవరం హైస్కూలు నందు జరిగిన వాలీబాల్,బ్యాడ్మింటన్ క్రీడల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపీపీ మాట్లాడుతూ యువతకు మేలు చేసేందుకే ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బృహత్తర ఆలోచనకు అందరం ధన్యవాదాలు తెలపాలని అన్నారు. మండల స్థాయిలో గెలిచిన జట్లు రాష్ట్ర స్థాయి వరకు వెళ్లి గెలుపొందాలని అన్నారు.ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకొని ఆల్ ది బెస్ట్ తెలియజేశారు.జడ్పిటిసి మాట్లాడుతూ పండుగ వాతావరణం లో ఈ క్రీడలు నిర్వహిస్తున్నా మని,పాల్గొన్న ప్రతి ఒక్కరికి టీ షర్టు,క్యాప్ లు ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్నారన్నారు.ఎంపీడీవో గుమ్మ చంద్రశేఖర్ మాట్లాడుతూ కోనేటిపురం-వెల్లటూరు జట్ల మధ్య జరిగిన మూడు సెట్ల వాలీబాల్ పోటీలు ఆద్యంతం రసవత్తరంగా సాగిందన్నారు. భట్టిప్రోలు తమ్మన మల్లికార్జున రావు ఉన్నత పాఠశాల నందు కబడ్డీ పోటీలు,ఐలవరం జిల్లా పరిషత్ పాఠశాల నందు బాల్ బ్యాడ్మింటన్ పోటీ లు,పెసర్లంక జిల్లా పరిషత్ పాఠశాల నందు ఖోఖో పోటీలు జరిగాయన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భట్టిప్రోలు,ఐలవరం, సూరేపల్లి, పెసర్లంక గ్రామ సర్పంచులు,ధారా రవికిరణ మయి చన్నయ్య,మాచర్ల కోటేశ్వరరావు,మోర్ల విజయలక్ష్మి , వేములపల్లి వెంకటేశ్వరరావు, తహసిల్దారు ధూళిపూడి వెంకటేశ్వరరావు పలువురు పి ఇ టీ లు,పంచాయతీ కార్యదర్శులు, క్రీడాకారులు,గ్రామ ప్రజలుపాల్గొన్నారు.

## బుద్ధాం గ్రామంలో బోదకాలు వ్యాధి నిర్ధారణ రక్త పరీక్షలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్ : బాపట్ల జిల్లా మలేరియా అధికారుల ఆదేశాల మేరకు కర్లపాలెం వైద్యాధికారి గోపీనాథ్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి బుద్ధాం గ్రామంలో బోదకాలు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసేందుకు వైద్య సిబ్బంది రక్త నమోనాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ షైనీ మేఘన, సూపర్వైజర్ ఇసాక్, ఆరోగ్య సిబ్బంది జాషువా, రత్నకుమారి, లావణ్య, శివ కుమారి పాల్గొన్నారు.

## పది కుటుంబాలు టిడిపిలో చేరిక



సింగరాయకొండ,మేజర్‌న్యూస్: పట్టణంలోని రామాలయం సెంటర్‌కు చెందిన పల్లవరపు మోహన్, అతనుకు చెందిన 10 కుటుంబాలు బుధవారం తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కొండేపి శాసనసభ్యులు డోల బాల వీరాంజనేయ స్వామి తూర్పు నాయుడు పాలెం గ్రామంలో వీరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ గెలుపు కొరకు కష్టపడి పని చేయాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోనపురెడ్డి సుబ్బారావు, మించల బ్రహ్మయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నాగరాజు, చక్రిలకు ఉగ్ర అభినందనలు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ టిడిపి యాప్‌లో మండలం నుంచి గ్రామానికి చెందిన నల్లపోతుల నాగరాజు కోన చక్రిలకు తెలుగుదేశం రాష్ట్ర ఆఫీసు నుంచి వారి ఇరువురు కలిసి తెలుగుదేశం పార్టీని అభివృద్ధి చేయుటకు ఎంతో కృషి చేసి యాక్టివా పనిచేశారని వారికి టేబుల్ ప్లాన్‌ను వారికి ఇరువురికి టేబుల్ ఫ్లాగ్‌ను కనిగిరి టిడిపి ఇంచార్జ్ ఉగ్ర నరసింహ రెడ్డి బుధవారం నాడు అందజేశారు వీరిని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభినందనలు ఇచ్చారు. టీడీపీ యాప్‌లో వెలిగండ్ల మండలం నుంచి యాక్టీవ్‌గా ఉన్న నల్లబోతుల నాగారాజు, గోనా చక్రిలకు స్టేట్ ఆఫీస్ నుంచి వారికి వచ్చిన టేబుల్ ప్లాగ్‌ను పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే డా.ఉగ్ర వారికి అభినందించారు.

# నైపుణ్యాలే విద్యార్థి బంగారు భవితకు మార్గదర్శకం



కందుకూరు,మేజర్‌న్యూస్: ఇంజనీరింగ్ విద్యార్థులు సాఫ్ట్ వేర్ లాంగ్వేజెస్ లో కనీస నైపుణ్యాలు సాధిస్తే ఉద్యోగాలకు కొదవలేదని మైక్రాన్ కంపెనీ సాఫ్ట్ వేర్ ఇంజనీర్ సందీప్ వెల్లడించారు. ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో గత వారం రోజులుగా డీ- కోడ్ సాఫ్ట్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 3వ సంవత్సరం ఈసీఈ,ఈఈఈ విద్యార్థులకు జరుగుతున్న వర్క్ షాప్ ముగింపు కార్యక్రమంలో ముఖ్య విశ్లేషకునిగా సందీప్ పాల్గొని సందేశమిచ్చారు. వీఎల్ఎస్ఐ లో ప్రావీణ్యం సాధిస్తే ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీలైన టిసిఎస్, ఇన్ఫోసిస్ తదితర కంపెనీలు 5-6 రెట్లు అధిక ప్యాకేజీ తో ఉద్యోగాలు మార్కెట్ లో లభ్యమవుతున్నాయన్నారు. వర్క్ షాప్ నిర్వాహకులు దత్తాత్రేయ మాట్లాడుతూ గత వారం రోజుల్లో విద్యార్థులు నేర్చుకున్న నైపుణ్యాలను రోజు 30 నిమిషాలు సమీక్షించుకుంటే ఏ కంపెనీ ఇంటర్వ్యూ నైనా సులభతరంగా ఎదుర్కొని ఉద్యోగానికి అర్హత సాధించవచ్చని అభయ మిచ్చారు.

**సాధారణ విద్యార్థులకు అసాధారణ శిక్షణ**

ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ సాంకేతిక సంచాలకులు డాక్టర్ కే.విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ సాధారణ విద్యార్థులను సైతం నైపుణ్యాలలో అసాధారణంగా తీర్చిదిద్ది ఉద్యోగ పత్రం డిగ్రీకి జత చేయడం తమ లక్ష్యమన్నారు. విద్యా బోధనలో కూడా ఆధునిక విధానాలను సమకూర్చడంలో భాగం గానే వ్యయ ప్రయాసలకోర్చి ఇటువంటి వర్క్ షాప్ లు నిర్వహిస్తున్నామన్నారు. గతంలో డిగ్రీలు పొంది ఉద్యోగం పొందలేక ఖాళీగా ఉన్న వారికి కూడా షార్ట్ టర్మ్ ఉచిత శిక్షణతో ఉద్యోగవకాశాలు కల్పిస్తున్న ఘనత "ప్రకాశం అటానమస్"కే దక్కుతుందన్నారు. కాలేజ్ అకడమిక్ ఇన్చార్జ్ ఎస్ఎన్ మీరవలి వర్క్ షాప్ నిర్వాహకునిగా వ్యవహరించారు.



## టిఆర్ఆర్‌లో సంక్రాంతి సంబరాలు

కందుకూరు, మేజర్‌న్యూస్: టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత విభాగం తరపున కళాశాలలో ముగ్గుల పోటీలు, ఫుడ్ ఫెస్టివల్ , భోగిమంటలు మొదలగు కార్యక్రమాలు జరపడం జరిగింది.విద్యార్థులు రంగురంగుల ముగ్గులు వేసి మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేటట్లు వేడుకలను నిర్వహించడం జరిగింది . అదేవిధంగా వివిధ రకాలైన సాంప్రదాయ వంటలను తయారు చేసి విద్యార్థులు ప్రదర్శనలో ఉంచారు. వారు తయారు చేసినటువంటి వంటలకు గాను ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇవ్వడం జరిగింది. ముగ్గుల పోటీలలో కూడా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇవ్వడం జరిగింది. విద్యార్థులు భోగిమంటలు మొదలగు సంబరాలతో సంక్రాంతి సంబరాలను నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ ఎం రవి కుమార్ కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర క్రీడా సంబరాల పోటీలు ప్రారంభం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో ఆడుదాం ఆంధ్ర గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని ముల్లపాడు రహదారిలోని ఆదర్శ బీఈడీ కళాశాల యందు 'ఆడుదాం ఆంధ్ర' నేటి నుంచి మండల స్థాయి క్రీడా సంబరాల పోటీలను ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య హాజరై ప్రారంభించి



తొలుత క్రీడా కారులతో కరచాలనం చేస్తూ తదుపరి మాట్లడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్ర అనే ఐదు రకాల పోటీలు బ్యాడ్మింటన్ క్రికెట్, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలను శ్రీకారం చుట్టారు. గతంలో ఎన్నడూ లేని విధంగా క్రీడాకారులను ప్రోత్సహించి క్రీడాకారుల్లో దాగిన ప్రతిభను వెలికితీసేందుకు ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు దోహదపడతాయి. క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల మంచి స్నేహభావం పెంపొందుతుందన్నారు. ఈక్రీడా పోటిలు ఈనెల 10 నుండి 20వ తేది వరకు వారం రోజుల పాటు జరుగును. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ రామకృష్ణయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల్లోకీ రక్తదానం ప్రాముఖ్యమైనది

కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ రక్త దాతలను అభినందించడం జరిగినది. అని



దానాల్లోకీ రక్తదానం ప్రాముఖ్యమైనది అని తెలిపారు అదేవిధంగా కృష్ణ బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రతినిధి పాశం కొండయ్య రక్త దానం చేయడం కొరకు యువత ముందుకు రావాలి అని రక్త దాతలు ప్రాణం పోసిన వారితో సమానం అన్నారు. భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరణ జరగనున్న సందర్భంగా రక్తదాన శిబిరాన్ని సందర్శించి సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా రక్త దాతలు మున్సిపల్ కమిషనర్ మనోహర్, సచివాలయం కన్వీనర్ దేవిశెట్టి రాజేష్ వాలెంటీర్ జంగిలి సుబ్బారావు తదితరులకు ధృవ పత్రాలు అందజేశారు. ఈకార్యక్రమం లో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్, డీఎల్ డిఓ పద్మావతి, మున్సిపల్ మేనేజర్ చంద్రమోహన్, మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## 19న అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొనాలి

**- డాక్టర్ గోన రంజిత్ కుమార్**



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణ క్రిస్టియన్ మైనార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు డాక్టర్ గోన రంజిత్ కుమార్ మాట్లాడుతూ క్రిస్టియన్ మైనార్టీ సెల్ నాయకుల పిలుపు విజయవాడలో ఏర్పాటు చేసిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఈనెల 19న జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని వైయస్సార్సీపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం గిద్దలూరులో పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు గత ప్రభుత్వంలో చంద్రబాబు అంబేద్కర్ విగ్రహాన్ని అమరావతిలో ఏర్పాటు చేస్తానని చెప్పి పిచ్చి మొక్కల మధ్య శంకుస్థాపన చేసి వదిలేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విజయవాడ నడిరోడ్డున అంబేద్కర్ వారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రారంభస్థవానికిని శ్రీకారం చుట్టారని తెలిపారు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 60 శాతం పదవులు ఇచ్చి సామాజిక న్యాయాన్ని పాటించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. ఈ సమావేశంలో గిద్దలూరు క్రిస్టియన్ మైనార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు డాక్టర్ గోన రంజిత్ కుమార్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో ప్రారంభమైన ఆడుదాం ఆంధ్ర పోటీలు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: బుధవారం ఆడుదామా ఆంధ్ర మండల స్థాయి ఆటలు పోటీలు మండల పరిషత్ అధ్యక్షురాలు రామన మహాలక్ష్మి అధ్యక్షతన మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాతపూడి సుకుమార్, తాసిల్దార్ ఎన్.వాసు ఆధ్వర్యంలో వెలిగండ్ల జిల్లా పరిషత్ హైస్కూల్లో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రామన మహాలక్ష్మి మాట్లాడుతూ గ్రామస్థాయిలో విజయవంతంగా జరిగిన ఆడుదాం ఆంధ్ర పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులతో మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాడని అదేవిధంగా ప్రతి విద్యార్థి క్రీడల్లో విజయం సాధించి ఉన్నత స్థాయిలో ఉండాలనేది జగన్మోహన్ రెడ్డి ముఖ్య ఉద్దేశమని ఆమె అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించుకొని మండల స్థాయిలో విజయం సాధించి నియోజకవర్గ స్థాయిలో, జిల్లాస్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామన తిరుపతి రెడ్డి, ఎంపీడీవో సుకుమార్, తాసిల్దార్ ఎన్.వాసు, మండల విద్యాశాఖ అధికారి దాస్ ప్రసాద్, వైసిపి నాయకులు వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, వై నాగూర్ యాదవ్, ఎలుక నారాయణ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, మండల పరిషత్ సిబ్బంది, హైస్కూల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు,

## ఆడుదాం ఆంధ్ర తో సంక్రాంతి సంబరాలు

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి రూపొందించిన ఆడుదాం-ఆంధ్ర పోటీలతో ఆంధ్రాలో సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయని శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి అన్నారు. ఆడుదాం-ఆంధ్ర టోర్నమెంట్ లో భాగంగా బుధవారం స్థానిక ఎన్ఆర్ అండ్



పీఎం హైస్కూల్ ఆవరణలో ఆటల పోటీలను కరణం బలరాం ప్రారంభించారు. ఈ సందర్భంగా కరణం బలరాం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ తహశీల్దార్ కె ప్రభాకర్‌రావు, ఎంపీడీవో కె నేతాజి, కమీషనర్ కె రామచంద్రారెడ్డి, డీఈ పి యేసయ్య, గవిని శ్రీనివాసరావు, బొనిగల జైసన్ బాబు, ఆసాది అంకాలరెడ్డి, చీమకుర్తి బాలకృష్ణ, ధనుంజయ, చిలుకోటి శ్రీనివాస రావు, కోడూరి ప్రసాద్‌రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు, అధికారులున్నారు.

## ఆరోగ్య సురక్ష ఫేజ్ -2 కార్యక్రమం పరిశీలన



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆరోగ్య సురక్ష ఫేజ్-2 కార్యక్రమాన్ని ప్రకాశం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ పద్మజ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్ సుమయ, నంద్యాల రోడ్డు పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి భార్గవ రంగా రెడ్డి, కోట గడ్డ పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మహబూబ్ షరీఫ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర భవిషత్తుకు టీడీపీ భరోసా

చీరాల,మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్ర ఉన్నత భవిషత్తుకు అండగా ఉంటూ ప్రజా సంక్షేమానికి ప్రధాన ప్రాతినిధ్యం వహిస్తుందని నియోజకవర్గ టిడిపి యువనే ఎం గౌరీ అమర్నాద్ అన్నారు. భవిషత్తుకు బాబు గ్యారెంటీ కార్యక్రమం లో భాగంగా బుధశారం స్థానిక 9వ వార్డులో ఇంటింటికి టిడిపి మ్యానిఫోస్టో కరపత్రా లను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా అమార్నాధ్ మాట్లాడుతూ ప్రజలకు అండగా ఉంటే ప్రభుత్వం టిడిపి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ అజ్మత్ ఆలీ, సయ్యద్‌బాబు, షేక్ కరిముల్లా, ఎస్‌కె ఆసిఫ్ ఆలీ, మద్దిన వెంకటేశ్వరరావు, ఈడిగ మోమన్‌గౌడ్, పల్లగొర్ల బాల సుబ్రమణ్యం, కౌతారపు జనార్దనరావు, అంగిరేకుల వెంకటేశ్వరరావు, కర్పూరపు సుబ్బలక్ష్మి, పల్లగర్ల మస్తాన్‌రావు, కుంచాల రామాంజనేఉలు, అవ్వారు సాంబయ్య, కోసూరి శ్రీను, సూరగాని హనుమంతరావు, విన్నకోట జగదీష్, భువనగిరి నారాయణ, గోసాల శ్రీను, చౌటుపల్లి రాంబాబు, పృధ్వి రామారావు, వంగపాటి నరసింహారావు, పూస హరిబాబు, రావూరి శేషగిరి తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీగౌతమి విద్యా సంస్థల్లో సంక్రాంతి సంబరాలు

చీరాల, మేజర్ న్యూస్: పట్టణంలో ప్రముఖ విద్యా సంస్థ అయిన శ్రీగౌతమి విద్యా సంస్థ లో సంక్రాంతి సంబరాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాద్యాయులు విద్యార్థుల చేత సాంప్రదాయ వస్త్ర వేషధారణ చేసి అలరించారు. వివిధ వేషధారణతో విద్యార్థులు చేసిన హరిదాసు ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో శ్రీగౌతమి విద్యా సంస్థల యాజమాన్యం, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## బీసీలకు కూడా టీడీపీ అండగా ఉంటుంది

చీరాల, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ అన్ని సామాజిక వర్గాల వారితో పాటు బీసీలకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందని నియోజకవర్గ టిడిపి యువనేత యం గౌరీ అమర్నాధ్ అన్నారు. జయహో బీసీ కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక ఎల్‌బినగర్‌లో అమర్నాధ్ నాయకులతో కలిసి అవగాహన ర్యాలీని



నిర్వహించారు. ఈ సందర్భంగా అమర్నాధ్ మాట్లాడుతూ బీసీలు నిర్వహించే కుల వృత్తులలోని పనిముట్ల కు టిడిపి చేయూతనందిస్తూ 90 శాతం రాయితీ కల్పించిందని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వస్తే అమలు చేస్తే పదకాలపై ఇంటింటికి వివరించి మద్దుతు కోరడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ అజ్మత్ ఆలీ, సయ్యద్‌బాబు, షేక్ కరిముల్లా, ఎస్‌కె ఆసిఫ్ ఆలీ, మద్దిన వెంకటేశ్వర రావు, ఈడిగ మోమన్‌గౌడ్, పల్లగొర్ల బాలసుబ్రమణ్యం, కౌతారపు జనార్దనరావు, అంగిరేకుల వెంకటేశ్వరరావు, కర్పూరపు సుబ్బలక్ష్మి, పల్లగర్ల మస్తాన్‌రావు, కుంచాల రామాంజనేఉలు, అవ్వారు సాంబయ్య, కోసూరి శ్రీను, సూరగాని హనుమంతరావు, విన్నకోట జగదీష్, భువనగిరి నారాయణ, గోసాల శ్రీను, చౌటుపల్లి రాంబాబు, పృధ్వి రామారావు, వంగపాటి నరసింహారావు, పూస హరిబాబు, రావూరి శేషగిరి తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ విజిలెన్స్ అధికారుల దాడులు

పొదిలి,మేజర్‌న్యూస్ : విద్యుత్ విజిలెన్స్ అధికారులు ఈఈ తోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. వివరాలను ఈఈ అబ్దుల్ కరీం సమావేశం వివరించారు. 45 బృందాలు తనిఖీలు నిర్వహించారు. 3621 గృహ వినియోగ సర్వీసులు, 113 వాణి జ్య సర్వీసులు తనిఖీలు చేశారు. 33 సర్వీసులు అదనపు లోడు వినియోగిస్తున్నట్లు గుర్తించి రూ. 1.77లక్షల జరిమానాలు వేశారు. 9 అక్రమ సర్వీసులను గుర్తించి రూ.లక్ష జరిమానా విధించినట్లు చెప్పారు. దాడుల్లో దర్శి డివిజన్ డిఈలు, ఏఈలు, విజిలెన్స్ డిఈలు, ఏఈలు పాల్గొన్నారు.



# ఎస్మా ప్రయోగించిన వెనక్కు తగ్గం..ప్రభుత్వం దిగిరావాల్సిందే

కందుకూరు,మేజర్‌న్యూస్: అంగన్వాడి ఆందోళన 30వ రోజుకు చేరుకుంది. ఉలవపాడు ప్రాజెక్టు పరిధిలోని, ఉలవపాడు గుడ్లూరు లింగసముద్రం మండలాల వర్కర్లు హెల్పర్లు కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు ప్రయోగించిన, అంగన్వాడీలు భయపడేది లేదని అంగన్వాడీల పోరాట పటిమకు ప్రభుత్వం దిగిరాక తప్పదని ఆయన హెచ్చరిక చేశారు. గతంలో కార్మికులు ఉద్యోగులు ఉపాధ్యాయులపై కక్షగట్టి కక్ష సాధింపు చర్యలు చేపట్టిన ఏ ప్రభుత్వం కూడా మనుగడ సాదించలేదని మట్టి కరచి పోయారని ఆయన సందర్భంగా గుర్తు చేశారు. ఒకపక్క అంగన్వాడీలతో చర్చలు జరుపు తామంటూ మరొకపక్క బెదిరింపు నోటీసులు పంపడం ఎంతవరకు సమంజసమని ఆయన అన్నారు. మహిళలని చూడకుండా అర్ధరాత్రి పూట వాళ్ళ ఇళ్లకు వెళ్లి నోటీసులు తీసుకుని బెదిరించడం తీసుకోకపోతే మంచాల మీద విసిరి పారేయడం గోడకు అంటించడం ఇలాంటి చర్యలు చేపట్టడం ప్రజాస్వామ్య హక్కులు తప్ప మరొకటి కాదని ఆయన అన్నారు. అర్ధరాత్రి పూట మహిళలకు పోవడం నేరం కాదా, వాళ్లను హింసించడం చట్టరీత్యా నేరం. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జి వి బి కుమార్, ప్రాజెక్టు లీడర్ సిహెచ్ ఇంద్రావతి గుడ్లూరు లింగసముద్రం సిఐటియు మండల అధ్యక్షులు ఎస్కే పద్మజ బీమార్తమ్మ సెక్టార్ లీడర్లు సిహెచ్ పద్మజ ఎం పద్మ డి రమాదేవి బి మార్తమ్మ కామాక్షి ప్రసన్న ఎస్కే అమీర్నిసా కృష్ణకుమారి, సిహెచ్ రమాదేవి ప్రభావతి, కోటేశ్వరి, కుమారి బి వరలక్ష్మి, ఎస్.కె సాహిన ఆర్ సుమ జి ఎస్తేరమ్మ కే ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు



## అంగన్‌వాడీలకు మద్దతుగా కాంగ్రెస్ నేతలు తహసీల్దార్‌కి వినతి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో గత కొన్ని రోజుల నుండి న్యాయబద్ధంగా ధర్నా చేస్తున్న అంగన్వాడి కార్యకర్తలకు మద్దతుగా గిద్దలూరు ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేసిన పగడాల రంగస్వామి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ మద్దతుగా వినతి పత్రం



అందజేశారు. గత కొన్ని రోజులు న్యాయబద్ధంగా ధర్నా చేస్తున్న అంగన్వాడి కార్యకర్తలు ప్రభుత్వం ప్రయోగించిన ఎస్మా చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వారికి సంఘీభావంగా తెలుపుతూ గిద్దలూరు తాసిల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. గిద్దలూరు నియోజకవర్గంలో అన్ని పోలింగ్ బూత్లు ఓటర్లు లిస్టులు తనిఖీలు చేసి సరైన ఓటర్లకు యువకులకు ఓటు హక్కు కలిగించాలని ఈ నియోజకవర్గంలో తప్పులు ఓటర్ లిస్టులను దొంగ ఓటర్ లిస్ట్‌లో తొలగించి నియోజకవర్గం రాబోవు ఎలక్షన్లు ప్రశాంతంగా జరిపించాలని తాసిల్దార్ మరొక వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు జానకి రంగనాయకులు, పోతంశెట్టి తిరుపాలయ్య, జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ షేక్ జమాలు, జిల్లా సెక్రెటరీ సింగంశెట్టి నాగరాజు, జిల్లా సెక్రెటరీప్ విక్కిలి నాగేశ్వరావు, మండల కిసాన్ సెల్ మండల నాయకులు రమణ, మార్కొండ రమణయ్య, తదితర నాయకులు పుల్లయ్య పాల్గొన్నారు.

## పొదిలిలో ఆడుదాం ఆంధ్ర ర్యాలీ

పొదిలి,మేజర్‌న్యూస్ : పొదిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆడుదాం ఆంద్రా కార్యక్రమం సందర్భంగా ర్యాలీ జరిగింది. కార్యక్రమంలో కమిషనర్ జోషెఫ్ దానియేల్, వైసీపీ నాయకులు జి.చెన్నారెడ్డి, పట్టణ కన్వీనర్ నూర్జహాన్ బేగం, గూడూరి వినోద్, ఎంఈఓ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మాదాలవారిపాలెంలో జగనన్న ఆరోగ్యసురక్ష

పొదిలి,మేజర్‌న్యూస్ : పొదిలి మండలంలోని మాదాలవారిపాలెం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమంలో బాగంగా వైద్య శిభిరం



జరిగింది. సచివాలయం నూతన కన్వీనర్ గుంటూరు నాగిరెడ్డి, సొసైటీ ప్రసిడెంట్ ఈశ్వరరెడ్డి, యూత్ నాయకులు గుంటూరు పిచ్చిరెడ్డి చేతుల మీదుగా ఆరోగ్యశ్రీకార్డులు, కంటి వెలుగు కార్యక్రమంలో బాగంగా కళ్ళ జోళ్ళు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు, మెడికల్ ఆఫీసర్లు పాల్గొని ఓపిలు చూశారు. నాగిరెడ్డి మాట్లాడుతూ ఇలాంటి శిభిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మెడికల్ సిబ్బంది, ఏఎన్‌ఎం జిలానీ, ప్రజా ప్రతినిధులు, స్థానిక వైసీపీ నాయకులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## రాజన్న ట్రస్టు ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

పొదిలి,మేజర్‌న్యూస్ : రాజన్న చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పొదిలిలోని జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో ఈనెల 12 నుంచి 16వ తేదీ వరకు మార్కాపురం నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహి స్తున్నట్లు ట్రస్టు చైర్మన్ బీరం రాజమోహనరెడ్డి చెప్పారు. మొదటి బహుమతి రూ.14, 999లు, రెండ వ బహుమతి రూ.9999లు, మూడవ బహుమతి రూ.4,999లు అందచేయటం జరుగుతుందని తెలిపారు. 14వ తేదీన రక్తదాన శిభిరం, 15న ముగ్గుల పోటీలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని చెప్పారు. వివరాలకు 8465959046 నెంబర్‌ను సంప్రదించాలని రాజమోహనరెడ్డి తెలిపారు.



## పీఎం విశ్వకర్మ అసెంబ్లీ ఇంఛార్జి శివాజి

చీరాల, మేజర్ న్యూస్: ప్రధాన మంత్రి విశ్వ కర్మ పదకం చీరాల అసెంబ్లీ ఇంచార్జిగా నాసిక శివాజి ఎంపికవ్వడం ఆనందదాయకమని విశ్రాంత ప్రిన్సిపాల్ సత్రం మల్లేశ్వర రావు అన్నారు. మండలంలోని ఆమోదగిరిపట్నం దేవాంగ



సంక్షేమ సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నాసిక శివాజికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంఅ సత్రం మల్లేశ్వరరావు నాసిక శివాజికి పూలమాల వేసి, దుశ్శాలవాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సజ్జా హేమలత, బండారు ఆనంద ప్రసాద్, బండ్ల బాబు, యారాసు అరుణ్‌బాబు, నాసిక జగన్ మోహనరావు, చల్ల విజయ్, బండ్ల తిరుమలాదేవి తదితర దేవాంగ సంక్షేమ సంఘం వారు ఉన్నారు.

## శ్రీగౌతమీ విద్యా సంస్థల్లో సంబరాలు

చీరాల, మేజర్ న్యూస్: పట్టణంలోని ప్రముఖ విద్యా సంస్థలు అయిన శ్రీగౌతమి విద్యా సంస్థల్లో సంక్రాంతి సంబరాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీగౌతమి కళాశాలలో బుధవారం విద్యార్థులకు సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీ లను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు వేసిన రంగవల్లులు అత్యంత ఆకర్షణీయంగా చూపరును ఆకట్టుకున్నాయి. అనంతరం బోగి మంటలు వేసి అత్యంత ఆనందోత్సవంతో సంక్రాంతి పండుగ ముందస్తు వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ ఎంవీ, డైరెక్టర్ కేవీ, ప్రిన్సిపాల్ ఎన్ శ్యాంప్రసాద్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ వరప్రసాద్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## తాసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

### - 20 వేలతో పట్టుబడ్డ ఇంచార్జి గురిజేపల్లి వీఆర్వో, వీఆర్ఏ

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: తహశీల్దార్ కార్యాలయంపై బుధవారం ఏసీబీ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. దీనిలో భాగంగా ఎర్రగొండపాలెం మండలం రామచంద్రపురం రెవిన్యూలో నాగిరెడ్డి నాగిరెడ్డి అనే ఫిర్యాదుదారుడు, రైతు వారి తల్లి నుంచి రిజిస్ట్రేషన్ జరిగింది. పట్టాదారు పాస్ పుస్తకం కొరకు ఆన్లైన్లో ముటేషన్ తండ్రి నుంచి య.1-99 సెంట్లు సవరణ కొరకు ఈ రెండు అర్జీలు నిమిత్తము వీఆర్వో కుమార్ నాయక్ రూ.25 వేలు లంచం డిమాండ్ చేయగా చివరకు 20 వేలకు ఒప్పందం కుదుర్చుకొని సదురు అమౌంట్‌ను గురిజేపల్లి వీఆర్ఏ జానీ బాషాకు ఇవ్వమని కోరగా, జానీ భాష తెలివిగా చింతలచెరువు వెంకటేశ్వర రెడ్డి అనే వ్యక్తికి ఇస్తున్న సమయంలో ఏసీబీ అధికారులు దాడి చేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వీరిని నెల్లూరు ఏసీబీ కోర్టుకు తరలిస్తామని ఎసిబి అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో డీఎస్పీ వి.శ్రీనివాసరావు, సిఐ ఎన్.ఎస్.ఎస్ అపర్ణ, సిఐ -2 సిహెచ్.శేషు, ఎస్ఐ జే.బీ.ఎన్.ప్రసాదు ఉన్నారు.



## నేడు ఎడ్ల బల ప్రదర్శనలో
## 3 కోట్లు విలువ కలిగిన రెండు ఎడ్ల జతలు

దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని బూచేపల్లి వెంకాయమ్మ, ఆమె కుమారుడు మాజీ ఎమెల్యే శివ ప్రసాద్ రెడ్డి జాతీయ స్థాయిలో ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన ను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలో హైదరాబాద్‌కు చెందిన సజ్జ హాస్య చౌదరి, సతీష్ చౌదరికి చెందిన రెండు ఎడ్ల జతలు పాల్గొననున్నాయి. జనసేన నాయకులు గరికపాటి వెంకట్ ఏర్పాటు చేసిన ఎడ్ల బల ప్రదర్శనలో పాల్గొని ప్రథమ బహుమతి ట్రాక్టర్‌ని కైవసం చేసుకున్నాయి. సతీష్ చౌదరిది ఉమ్మడి గుంటూరు జిల్లాలోని వేమూరు నియోజకవర్గం పరిధిలోని అనంతవరం స్వగ్రామం. 20 సంవత్సరాలు కిందట హైదరాబాద్ వెళ్లిన ఆయన రియల్ ఎస్టేట్ వ్యాపారి. ఒంగోలు జాతిపై ఉన్నా మక్కువతో ఎడ్ల కొనుగోలు చేశారు. గరికపాటి వెంకట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోటీలో రెండు కోట్లు రూపాయలు పెట్టి కొనుగోలు చేసిన భీముడు, ఛత్రపతి ఎడ్ల జత ప్రథమ బహుమతి ని క్యేవసం చేసుకున్నాయి. ఆయనకు రెండు పందెపు ఎడ్ల జతలు ఉన్నాయి. గురువారం జరిగే పోటీలలో రెండు జతలు పాల్గొంటాయని తెలిపారు. భీముడు, ఛత్రపతిని రెండు కోట్లు రూపాయలు పెట్టికొన్నట్లు తెలిపారు. అర్జునుడు, బసవ అనే ఎడ్లను కోటి రూపాయలు పెట్టి కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈ రెండు జతలు పోటీలలో పాల్గొననున్నాయి.



**సంవత్సరానికి ఖర్చు 50లక్షలు....**

ఎస్.ఎస్.కాన్ స్ట్రాకేషన్ అధినేత సజ్జ చౌదరికి వీటి పోషణకు ఏడాదికి 50పైనే ఖర్చు ఉంటుందని తెలిపారు. వీటి సమ రక్షణకు ఐదు గురు ఉంటారని ఒక్కోరికి అన్ని ఖర్చులు పెట్టుకొని నెలకు 30వేల రూపాయలు జీతం ఇవ్వాలని తెలిపారు. ఎడ్లకు రెండు పూటలు ఉలవాలు పెట్టాలని, మధ్యాహ్నం రాగి జావా, బార్లీ జావా, 3గంటలకు ఖార్జురమ్ పెడతామణి తెలిపారు. సాయంత్రం క్యారెట్, బీట్రూ ట్ ప్రతి రోజు పెడతామని తెలిపారు. ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడులో ఎక్కడ ఎడ్ల బల ప్రదర్శనలు జరిగిన వెళ్తుంటామని తెలిపారు. ఒంగోలు జాతి మనుగడకు, భావితరాలకు ఒంగోలు జాతి వృషభ రాజలు ఖ్యాతిని తెలియచేసేందుకు వ్యయ ప్రయాసలతో కూడిన ఎడ్లను మేపుతున్నట్లు తెలిపారు.

## 16వ రోజుకు చేరిన మున్సిపల్ కార్మికుల సమ్మె

చీమకుర్తి, మేజరన్యూస్: పారిశుద్ధ్య కార్మికుల 16వ రోజు సమ్మెలో భాగంగా మునిసిపల్ కార్యాలయం వద్ద ధర్నా జరిగినది. అనంతరం బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయు నాయకుడు పూసపాటి వెంకటరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రధానమైన డిమాండ్ జీతం పెంపు జోలికి రాకుండా సొంత మీడియా ద్వారా, అధికారుల ద్వారా సమస్యలన్నీ పరిష్కరించినట్లు చెప్పడం కార్మికులను మోసగించడమేనన్నారు. ఇట్టా నాగయ్య మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించకుండా దళిత, గిరిజన బిడ్డలైన మునిసిపల్ కార్మికులను ఈ విధంగా రోడ్ల పాలు చేయడం రాష్ట్రప్రభుత్వానికి తగదన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ పట్టణ నాయకులు పి.పద్మ, పి.ఏడుకొండలు, టి.నరసయ్య, ఆర్.కోటేశ్వరరావు, కార్మికులు పాల్గొన్నారు.



# జగన్ పాలనలో రాష్ట్రంలో సంక్షోభం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో సంక్షోభం నెలకొందని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి వైసీపీ సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబుష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని కొండపేట గ్రామంలో పర్యటించి ఇంటింటికి తిరిగి టీడీపీ జనసేన ల ఉమ్మడి మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు, మహిళలకు వివరించారు. అనంతరం గ్రామ సభలో మాట్లాడుతూ నాడు తెలుగుదేశం హయాంలో రాష్ట్రంలో సంక్షేమాన్ని అందిస్తే నేడు జగన్ రెడ్డి సంక్షోభాన్ని మిగిల్చాడన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యమని రాబోయే ఎన్నికల్లో టీడీపీ జనసేన ల ఉమ్మడి ప్రభుత్వానికో మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, మాజీ కౌన్సిలర్ మండ్ల శ్రీనివాసులు, ఏ.వెంకటేశ్వర్లు, పి.వెంకట రమణ, పి.శ్రీను, ఎం.నడిపిలింగయ్య, ఆటో శ్రీను, పెద్ద లింగయ్య, మహబూబ్ బాషా, నన్నూ, రామయ్య, చిన్న రంగస్వామి, పిచ్చయ్య, టీడీపీ పార్లమెంట్ నాయకులు, మైనారిటీ నాయకులు, కాపు నాయకులు, బీసీ నాయకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ముత్తుముల సమక్షంలో
## మైనార్టీ కుటుంబాలు టిడిపిలో చేరిక

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో కంభం పట్టణానికి చెందిన షేక్ అల్లా బకాష్ ఆధ్వర్యంలో కోనేటి వీధికి చెందిన ముస్లిం మైనార్టీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీని వీడి టీడీపీలో చేరిన షేక్ రసూల్, షేక్ అబ్దుల్ రెహమాన్, షేక్ అబ్దుల్ కలాం, షేక్ బాషా, షేక్ గఫార్, బాషా, షేక్షా, ఖాసీం వలి, ముస్తాఫా, సుభాని, రజాక్, బాబు, సయ్యద్ రసూల్, పఠాన్ ఖాన్, ఖాసీం వలి, సలీం, ఫరీద్, కరీముల్లా, ప్రతాప్, అబ్దుల్ కలాం, రాము సాగర్, రంగారావు, జస్వంత్, సూరి, చిన్న, విష్ణు, టీడీపీ మండల అధ్యక్షులు తోట శ్రీను, ప్రధాన కార్యదర్శి ఆరెపల్లి మల్లిఖార్జున, షేక్ జిలాని, షేక్ అబ్దుల్ ఫజల్, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## క్రిస్టియన్ పాస్టర్, ఇవాంజలిస్ట్స్ వెల్ఫేర్ సొసైటీ
## నూతన కమిటీ అధ్యక్షుడిగా బొప్పూరి ప్రభుదాస్

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల క్రిస్టియన్స్ పాస్టర్స్ అండ్ ఇవాంజలిస్ట్స్ వెల్ఫేర్ సొసైటీ నూతన కమిటీ అధ్యక్షుడిగా బొప్పూరి ప్రభుదాస్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. పెద్దదోర్నాల మండలం రామచంద్రకోట క్రీస్తు సంఘం ఆవరణలో దర్శనం యోహాన్, తంగిరాల యాకోబు, డిపి ఏసయ్య ఆధ్వర్యంలో బుధవారం పాస్టర్లు సువార్తికులు నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు ఊదర డేవిడ్, పాస్టర్ల యూనియన్ మండల నూతన అధ్యక్షుడు బొప్పూరి ప్రభుదాస్, ఉపాధ్యక్షులు బరిగల దేవయ్య, కార్యదర్శి దర్శనం సుధీర్ బాబు, ఉప కార్యదర్శి జె.అబ్రహం నాయక్, కోశాధికారి కె.శాంతవర్ధన్, అడ్వైజర్లుగా బొప్పూరి పీటర్సన్, దొండపాటి యేసయ్య, సింగా ఆవులయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా ఎలకపాటి ఇమ్మానుయేల్, వై ప్రకాష్, సింగా వెంకటేశ్వర్లు, బి.ప్రభుదాస్, వై.ఆశీర్వాదం, మాండ్ల యోహాను, యు.ఏసేబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బొప్పూరి ప్రభుదాసు, పాత అధ్యక్షుడు తంగిరాల యాకోబును ఘనంగా సన్మానించారు. నూతన మండల కమిటీ అధ్యక్షుడు బొప్పూరి ప్రభుదాస్ మాట్లాడుతూ పాస్టర్లు సువార్తికుల సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తానని అదే క్రమంలో అందరి సమన్వయంతో సమాజంలో ఆధ్యాత్మిక పెంచుటకు అంకితభావంతో పని చేస్తానన్నారు.



### కోడి పందాలు పేకాట శిబిరాలు నిర్వహిస్తే
## చట్టపరమైన చర్యలు

మార్కాపురం,మేజర్ న్యూస్: కోడి పందాలు పేకాట శిబిరాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు సీఐ ఆవుల వెంకటేశ్వర్లు ప్రకటనలో తెలిపారు మార్కాపురం వ్యాప్తంగా భోగి, సంక్రాంతి,కనుమ పండుగల నేపథ్యంలో కోడి పందాలు,పేకాట శిబిరాలు నిర్వహిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆవుల వెంకటేశ్వర్లు తెలిపారు.కోడి పందాలు,జూదం వంటి వ్యసనాలు జీవితాన్ని నాశనం చేస్తాయని అన్నారు. మఫ్టీలో పోలీస్ నిఘా ఉందన్నారు.నిభందనలు అతిక్రమిస్తే సహించేదిలేదన్నారు.




## టిడిపి ఫ్లాగ్‌లను అందించిన మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

పీసీపల్లి, మేజర్‌న్యూస్: వైసిపి ప్రభుత్వ అరాచకాలను ఎండగడుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు సోషల్ మీడియా వేదికగా తీసుకెళ్తున్న టిడిపి కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి టిడిపి ఫ్లాగ్‌లను అందించారు. మన టిడిపి యాప్ నందు సోషల్ మీడియా వేదికగా ఎక్కువ చేసినందున టిడిపి రాష్ట్ర కార్యాలయం నుంచి వచ్చిన టిడిపి జెండాలను బుధవారం టిడిపి సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వేమూరి రామయ్య, పార్లమెంటు బీసీ సెల్ కార్యదర్శి కోమటిగుంట్ల వీరయ్య, ఏనుగంటి నాగేంద్ర బాబు, మూలే సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## 14 నుండి పాతమల్లాయపాలెంలో
## పొట్టేళ్ల పందేలు

బల్లికురవ, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగ పర్వదిన పుష్కరించుకుని మండలంలోని పాతమల్లాయపాలెం గ్రామంలో అభయాంజనేయ స్వామి విగ్రహం వద్ద ఆదివారం నుండి పొట్టేళ్ల పందాలు నిర్వహిస్తున్నట్లు మల్లాయపాలెం మాజీ సర్పంచ్ అబ్బారెడ్డి బాలకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు అబ్బారెడ్డి బాలకృష్ణ మొదటి బహుమతి రూ.1,01,116లు, రెండవ బహుమతి మల్లాయపాలెం గ్రామ సర్పంచ్ జూపల్లి రాఘవరావు రూ.51,116లు, మూడో బహుమతి ముద్దుపెట్టి చంద్రశేఖరరావు(శంకర్ అన్న) రూ.31,116లు, నాలుగవ బహుమతి జడ వెంకట కోటేశ్వరరావు, మర్రి సాంబశివరావు 21,116 అందిస్తున్నట్లు తెలిపారు. పోటీలలో పాల్గొనే పోటేళ్లకు రంగులు వేయరాదని అలాగే ఎర్ర ముచ్చు పోటేళ్లకు ప్రవేశం లేదన్నారు. మరిన్ని వివరాలకు 6305433005, 9701169525 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# రాబోయే ఎన్నికలు సమర్ధవంతంగా జరిగేలా చర్యలు చేపట్టాలి:జిల్లా ఎస్పీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని పోలీస్ అధికారులకు, సిబ్బందికి బుధవారం స్థానిక డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ సెంటర్‌లో ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించిన అంశాలపై శిక్షణా తరగతులు నిర్వహించారు. శిక్షణా కార్యక్రమంలో ఎన్నికల విధివిధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పలు అంశాలను జిల్లాఎస్పీ మలికగర్గ్ స్వయంగా వివరించారు. ఎన్నికల ప్రక్రియ, విధి విధానాలు, ఎన్నికల నియమ నిబంధనలు, ప్రవర్తనా నియమావళి, ఎలక్షన్ సంబంధిత చట్టాలు మరియు నేరాలు, అక్రమ ఆయుధాలు, మద్యం, నగదు ఇతర వస్తువు సీజు చేయు ప్రక్రియ, సమస్యాత్మక, అతి సమస్యాత్మక ప్రాంతాల సమాచారం, అక్కడ తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, తదితర అంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు. రాబోవు ఎన్నికలను శాంతి యుతంగా జరిపించేలా ప్రణాళికా బద్ధంగా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని, ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయినప్పటినుండి ఎన్నికల ప్రక్రియ పూర్తిస్థాయిలో ముగిసే వరకు పోలీసు ఆఫీసర్లు, సిబ్బంది సమన్వయంతో ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించుటకు కృషి చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, డిఎస్‌బి డిఎస్పీ బి. మరియాదాసు, ట్రాఫిక్ డిఎస్పీ వి. శ్రీనివాసరావు, కనిగిరి డిఎస్పీ రామరాజు, మార్కాపురం డిఎస్పీ వీర రాఘవరెడ్డి, దిశ డిఎస్పీ సిహెచ్ శ్రీనివాసరావు, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంచాలి

## గిరిజన ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో పరీక్షలు నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడంతోపాటు ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో ఇది విస్తరించకుండా పూర్తిస్థాయిలో పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం ఆయన అధ్యక్షతన సంబంధిత అధికారులతో ప్రకాశం భవనంలో సమావేశం జరిగింది. జిల్లా టి.బి., కుష్టు, ఎయిడ్స్ వ్యాధి నివారణ అధికారి సురేష్ కుమార్ మాట్లాడుతూ జన్యుపరంగా ఈ వ్యాధి వస్తుందన్నారు. లక్షణాలు ఏవీ లేని సికిల్ సెల్ క్యారియర్ (బాధితుడు) మరో సికిల్ సెల్ క్యారియర్‌ను (బాధితురాలిని) వివాహమాడితే సంతానానికి కూడా వస్తుందని చెప్పారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో ఈ పరిస్థితి ప్రధానంగా కనిపిస్తుందన్నారు. జిల్లాలో ముందస్తుగా గిరిజనులు, ముఖ్యంగా పశ్చిమ ప్రాంతంలో 14,623 మందికి రక్తపరీక్షలు చేయడానికి జిల్లాకు 12,613 కిట్లు వచ్చాయన్నారు. ఈ పరీక్షల కోసం 126 మంది ఏ.ఎన్.ఎం.లు, 15 మంది మెడికల్ ఆఫీసర్లకు ఈ నెల 2వ తేదీనే శిక్షణ ఇచ్చామన్నారు. ఇప్పటి వరకు 260 మందికి రక్తపరీక్షలు నిర్వహించగా, ఒకరిని క్యారియర్‌గా గుర్తించామని, అయితే వ్యాధి ఉన్నట్లు ఎవరినీ గుర్తించలేదని తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణతో పాటు క్యారియర్స్కు జెనెటిక్ కౌన్సిలింగ్ ఇవ్వడం ద్వారా ఈ వ్యాధి వ్యాపించకుండా చూడవచ్చని చెప్పారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి నెలాఖరు నాటికి జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో పూర్తి స్థాయిలో రక్తపరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఎం.హెచ్.ఓ. రాజ్యలక్ష్మి, ఐ.సి.డి.ఎస్. పి.డి. మాధురి, డి.ఈ.ఓ. సుబ్బారావు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, గిరిజన సంక్షేమ, ఆర్.డి.టి., రెడ్ క్రాస్ అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు. నిబంధనల మేరకే లైసెన్స్ రెన్యువల్ స్కానింగ్ సెంటర్ల నిర్వహణకు అవసరమైన అనుమతుల మంజూరులో నిబంధనల ఉల్లంఘన జరగకుండా చూడాలని కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేశారు. దీనిపై బుధవారం ఆయన అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలలో ఎలాంటి అక్రమాలు జరగకుండా చూడాలన్నారు. వీటికి అనుమతుల మంజూరుతోపాటు వాటి పునరుద్ధరణ సమయంలో అవసరమైన తనిఖీలు పకడ్బందీగా చేయాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించే స్కానింగ్ సెంటర్లకు నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో ఏ.ఎస్.పి నాగేశ్వరరావు, డి.ఎం.హెచ్.ఓ. రాజ్యలక్ష్మి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ భగీరధి, ఎస్.ఏ.ఆర్.డి.ఎస్. జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.










# దర్శికి వన్నె తెచ్చిన బూచేపల్లి

## దర్శి ముందుగానే పండుగొచ్చింది: మంత్రి సురేష్

## ఒంగోలుజాతి ఖ్యాతిని విస్తరింపజేస్తున్న బూచేపల్లి కుటుంబం

## దర్శి రూపురేఖలు మార్చిన బూచేపల్లి: మంత్రి నాగార్జున

## ఒంగోలు జాతి ఎడ్లు అంటే మక్కువ: ఛైర్‌పర్సన్

## పోటీలను ప్రారంభించిన శివప్రసాద్‌రెడ్డి, మంత్రులు

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గంలోని ప్రజలతో గత 25 ఏళ్ల నుంచి మమేకమై, తమ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు స్వర్గీయ బూచేపల్లి సుబ్బారెడ్డి, శివ ప్రసాద్ రెడ్డి నిర్వహించి దర్శికి వన్నె తెచ్చారాని మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. దర్శిలో జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శనను శివప్రసాద్‌రెడ్డి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సురేష్, మేరుగ నాగార్జున పాల్గొని పోటీలను ప్రారభించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ దర్శిలో ముందుగానే సంక్రాంతిని బూచేపల్లి కుటుంబం తీసుకువచ్చిందని, ఆకుటుంబం ఎల్లప్పుడూ ప్రజలు మంచిని కోరుకుంటుందన్నారు. భారీ ఏర్పాట్లు మధ్య జాతీయ స్థాయి లో ఎడ్ల బల ప్రదర్శనను నిర్వహించటం గర్వకారణమని అన్నారు. దర్శిలో పలు సేవ కార్యక్రమా లు నిర్వహించి ప్రజలు మనస్సు గెలుచుకున్న వ్యక్తి సుబ్బారెడ్డి అని, ఆయన తనయుడు శివ ప్రసాద్‌రెడ్డి అదే బాటలో నడవటం శుభసూచికం అన్నారు. ప్రజలు శ్రేయస్సు తమ కుటుంబం శ్రేయస్సు భావించే కుటుంబం బూచేపల్లిది అన్నారు. తమ కుటుంబానికి ఒంగోలు జాతి అంటే అమితమైన ప్రేమ అని అందుకే జాతీయ స్థాయిలో ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు, సంక్రాంతి అనేది రైతులు పండుగ అని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. ఈ పోటీలలో 17జతలు ఎడ్లబలప్రదర్శనలో పాల్గొన్నాయి. ముందుగా స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి, సుబ్బారెడ్డి చిత్ర పటం వద్ద నివాళులర్పించి పోటీలను ప్రారంభించారు.

**పోటీలోకి రూ.3 కోట్ల విలువైన రెండు ఎడ్ల జతలు**

దర్శిలో బూచేపల్లి వెంకాయమ్మ, ఆమె కుమారుడు మాజీ ఎమెల్యే శివప్రసాద్‌రెడ్డి జాతీయ స్థాయిలో ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలో హైదరాబాద్‌కు చెందిన సజ్జ హాస్య చౌదరి, సతీష్‌చౌదరికి చెందిన రెండు ఎడ్ల జతలు పాల్గొననున్నాయి. జనసేన నాయకులు గరికపాటి వెంకట్ ఏర్పాటు చేసిన ఎడ్ల బల ప్రదర్శనలో పాల్గొని ప్రథమ బహుమతి ట్రాక్టర్‌ను కైవసం చేసుకున్నాయి. సతీష్ చౌదరిది ఉమ్మడి గుంటూరు జిల్లాలోని వేమూరు నియోజకవర్గం పరిధిలోని అనంతవరం స్వగ్రామం. 20 ఏళ్ల కిందట హైదరాబాద్ వెళ్లిన ఆయన రియల్ ఎస్టేట్ వ్యాపారి. ఒంగోలు జాతిపై ఉన్న మక్కువతో ఎడ్లు కొనుగోలు చేశారు. గరికపాటి వెంకట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోటీలో రెండు కోట్లు రూపాయలతో కొనుగోలు చేసిన భీముడు, ఛత్రపతి ఎడ్ల జత ప్రథమబహుమతిని కైవసం చేసుకున్నాయి. ఆయనకు రెండు పందెపు ఎడ్ల జతలు ఉన్నాయి. గురువారం జరిగే పోటీలలో రెండు జతలు పాల్గొంటాయని తెలిపారు. భీముడు, ఛత్రపతిని రెండు కోట్లు పెట్టి కొన్నట్లు తెలిపారు. అర్జునుడు, బసవ అనే ఎడ్లను కోటి రూపాయలు పెట్టి కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈ రెండు జతలు పోటీలలో పాల్గొననున్నాయి.

**ఏడాదికి రూ.50లక్షల మేర ఖర్చు**

ఎస్.ఎస్ కాన్ స్ట్రాకేషన్ అధినేత సజ్జ చౌదరి వీటి పోషణకు ఏడాదికి రూ.50లక్షలపైనే ఖర్చు ఉంటుందని తెలిపారు. వీటి సంరక్షణకు ఐదుగురు ఉంటారని ఒక్కోరికి అన్ని ఖర్చులు పెట్టుకొని నెలకు రూ.30 వేలు జీతం ఇవ్వాలని తెలిపారు. ఎడ్లకు రెండు పూటలా ఉలవలు పెట్టాలని, మధ్యాహ్నం రాగిజావా, బార్లీజావా, 3గంటలకు ఖర్జురం పెడుతున్నట్టు పేర్కొన్నారు. సాయంత్రం క్యారెట్, బీట్రూట్ ప్రతిరోజు పెడతామని తెలిపారు. ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడులో ఎక్కడ ఎడ్ల బల ప్రదర్శనలు జరిగినా పాల్గొంటామని తెలిపారు. ఒంగోలు జాతి మనుగడకు, భావితరాలకు ఒంగోలు జాతి వృషభరాజాలు ఖ్యాతిని తెలియజేసేందుకు వ్యయ ప్రయాసలతో కూడినఎడ్లను మేపుతున్నట్లు తెలియజేశారు.

# వైసీపీని ప్రజలు బాదడం ఖాయం : ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణంలోని మందలపువారి కొష్టాలు, చల్లావారి కొష్టాలు, బిలాల్ నగర్, బాలాజీ నగర్ ప్రాంతాల్లో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అభివృద్ధి అంటే అప్పులు తెచ్చి పంచడం కాదు. అప్పులు చేయడంలో జగన్ రికార్డు బ్రేక్ చేశారు. ఆదాయాన్ని సృష్టించి, రాష్ట్రాన్ని మళ్లీ పరుగులు పెట్టించగల సత్తా చంద్రబాబు నాయుడుకే ఉంది అన్నారు. జగన్మోహన్ రెడ్డి కి పరిపాలన చేతకాదని ప్రజలు ఎప్పుడో తేల్చేశారు. ఈసారి ఎన్నికల్లో వైసీపీని ప్రజలు బాదడం ఖాయమన్నారు. కందుకూరు మున్సిపాలిటీలో టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప మరేమీ కనిపించడం లేదు. చేసిన పనులకు బిల్లులు రాక కాంట్రాక్టర్లు ఎదురు చూస్తున్నారు. ఈసారి వైసిపి ప్రభుత్వం రాదని గ్రహించి, కొంతమంది వైసీపీ నాయకులు నాసిరకంగా పనులు చేసి డబ్బులు దండుకునే ప్లాన్‌లో ఉన్నారని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాల గురించి ఇంటూరి నాగేశ్వరరావు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. కందుకూరు పట్టణ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 25 కోట్లు ఇస్తానని ఆర్భాటంగా ప్రకటించారని గుర్తు చేశారు. వాటిలో ఇంతవరకు ఒక్క పైసా కూడా విడుదల కాలేదని విమర్శించారు. కందుకూరు పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని స్థానిక ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి గొప్పలు చెప్పుకోవడాన్ని చూసి జనం నవ్వుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, సవిడిబోయిన వెంకటకృష్ణ, నాయకులు చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, వడ్డెళ్ళ రవిచంద్ర, పొడపాటి మహేష్, షేక్ మున్నా, చుండూరి శ్రీను, ముచ్చు వేణు, షేక్ సలాం పాల్గొన్నారు.

# విక్టర్ ప్రసాద్‌ను కలిసిన మాల మహానాడు బృందం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : బుధవారం ఒంగోలు నగరానికి వచ్చిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ ఎం. విక్టర్ ప్రసాద్‌ను మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిళ్లా చెన్నయ్య తన బృందంతో కలిశారు. బుధవారం ఆర్ అండ్ బి అతిథి గృహంలో జిల్లా అధ్యక్షులు మక్కెన థామస్‌తో కలిసి బిళ్లా చెన్నయ్య, రాష్ట్ర కార్యదర్శి లింగంగుంట కార్తీక్, దాసరి ప్రకాశం, కుంచాల వీరబ్రహ్మయ్య, పాలేటి బాబురావులు కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం దళితుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

## సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్సై బాజిరెడ్డి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: సూర్య దినపత్రిక 2024 నూతన క్యాలెండర్‌ను ఉలవపాడు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఏ.బాజిరెడ్డి ఆవిష్కరించారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజావాణిని వినిపిస్తున్న సూర్యకి అభినందనలు తెలియచేస్తూ భవిష్యత్తులో కూడా ఇలాంటి ఒరవడితోనే కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు రూరల్ ఎస్.ఐ.తిరుపతి పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ సంక్రాంతి సంబరాలు

దర్శి, మేజర్‌న్యూస్: తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి పండుగను తెలుగు ప్రజలందరూ ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకోవాలని తెలుగు వారి సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సైదా యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కైపు వెంకటకృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం నాడు దర్శి పట్టణంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర



ప్రధాన కార్యదర్శి కైపు వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ముగ్గుల పోటీల ప్రారంభోత్సవం అట్టహాసంగా ప్రారంభమైంది. ప్రతి సంవత్సరం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సారథ్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు విజయ సుశీల్ కుమార్, ఎర్రగొండపాలెం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మెడ బలిమి వెంకటేశ్వరరావు, కొండెపి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బొడ్డు సతీష్, కనిగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు కదిరి భవాని, జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు షేక్ రెహనా భాను, వాసు, కోటేశ్వరరావు ప్రతాపరెడ్డి వంశి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దేవాంగ సంక్షేమ సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



వేటపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం, దేవల మను బ్రహ్మ దేవాంగ సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం వేట పాలెం మండలం దేశాయి పేట పంచాయతీలోని శ్రీ నాగ లింగేశ్వర స్వామి శివాలయంలో రాష్ట్ర జిల్లా, చీరాల దేవాంగ ప్రముఖులచే నూతన సంవత్సరం సందర్భంగా క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగినది. సత్రం మల్లేశ్వర రావు అధ్యక్షతన ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగినది.

## భారత్ వికసిత్ సంకల్పయాత్ర జయప్రదం చేయండి

మార్కాపురం, మేజర్‌న్యూస్: అసెంబ్లీ నియోజకవర్గంలో రేపటినుండి ప్రారంభమవుతున్న భారత్ వికసిత్ సంకల్పయాత్ర లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాల వివరాలు డిజిటల్ స్క్రీన్ ద్వారా అధికారులు తెలియపరుస్తారు. హెల్త్ క్యాంపులు ఉజ్వల పథకం గ్యాస్ కనెక్షన్ల పంపిణీ ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుంది. అలాగే రైతులకి ఆధునిక వ్యవసాయం అధిక దిగుబడి వ్యవసాయం అధికారులు తెలియ చెబుతారు. ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసినదిగా మార్కాపురం బిజెపి అసెంబ్లీ ఇన్చార్జ్ పివి కృష్ణారావు ప్రకటనలో తెలిపారు.



## పలు కేసులు నమోదు:భారీగా జరిమానాలు

పొదిలి, మేజర్ న్యూస్ : విద్యుత్ అక్రమంగా వినియోగానికి పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని విద్యుత్ శాఖ ఈఈ ఎస్డి. అబ్దుల్ కరీం హెచ్చరించారు. విద్యుత్ విజిలెన్స్ అధికారుల బృందం బుధవారం పొదిలి మండలంలో విస్తృత దాడులు నిర్వహించారు. విజిలెన్స్ ఈఈ తోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చేసిన దాడుల్లో 45 బృందాలు తనిఖీలు నిర్వహించాయి. ఈసందర్భంగా ఈఈ ఎస్డి అబ్దుల్ కరీం మాట్లాడుతూ 3621 గృహ వినయోగ సర్వీసులు,113వాణిజ్య సముదాయ సర్వీసులను తనిఖీ చేశామని వెల్లడించారు. 33 సర్వీసులు అదనపు లోడు వినయోగిస్తున్నట్లు గుర్తించి 1.77 లక్షల రూపాయలు జరిమానా మరియు 9 సర్వీసులు అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్నట్లు గుర్తించి ఒక లక్ష రూపాయలు జరిమానా విధించామని తెలిపారు.

# రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబునాయుడు తోనే సాధ్యం

### బాబు షూరీటి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కందుల





పొదిలి, మేజర్ న్యూస్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, రానున్న ఎన్నికల్లో టిడిపిని అధికారంలోకి తెచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మార్కాపురం మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జి కందుల నారాయణరెడ్డి అన్నారు. బుధవారం పదో వార్డులో ఆయన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కందులకు ప్రజలు నీరాజనాలు పలికారు. మహిళలు తిలకం దిద్ది,హారతులు పట్టారు. ఈ సందర్భంగా కందుల ఆయన తనయుడు విఘ్నేశ్వర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యమని అన్నారు. ఒక్క అవకాశం పేరుతో వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసిందని విమర్శించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలుగుదేశం పార్టీ అధికారం తెచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కాటూరి పెద్దబాబు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ,రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, పొదిలి, కొనకనమిట్ల మండలాల కన్వీనర్లు మీగడ ఓబులరెడ్డి, మూరబోయిన బాబురావు యాదవ్, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్, మాజీ సర్పంచ్ లు కాటూరి చినబాబు,స్వర్ణగీత, జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ గౌస్ బాష, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శీను, మండల యూత్ అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు, గొట్ల గట్టు సర్పంచ్ పెరికే సుఖదేవ్ ,రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్ఎం బాష, జిల్లా లీగల్ సెల్ అధికార ప్రతినిధి షేక్ షబ్బీర్,మాజీ ఏఎంసి ఛైర్మన్ చప్పిడి రామలింగయ్య, మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి షేక్ యాసిన్,మాజీ ఎంపిటిసిలు ఇమాంసాహెబ్, గాలిముట్టి నరసింహారావు, తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మహిళా నాయకులు షేక్ షహనాజ్ బేగం, షేక్ మెహరున్నీసాబేగం,మాజీ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు షేక్ షబ్బీర్,మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున, షేక్ షాహిద్, వీరిశెట్టి సురేష్,మైనార్టీ నాయకులు ఖల్నాయక్,షేక్ మౌలాలి,పంచాయతీ జిలానీ,ముల్లా బుచ్చిబాబు,ముల్లా రబ్బానీ, దివ్వెల మురళి, రోల్ల శీను, మావిళ్ళపల్లి వెంకటేశ్వర్లు ఎంపీ మండల టీఎన్ఎస్ఎఫ్ మాజీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పానెం హనిమిరెడ్డి విస్తృత పర్యటన





బల్లికురవ, మేజర్‌న్యూస్: బుధవారం మండలంలోని అంబడిపూడి, ముక్తేశ్వరం గ్రామాల్లో అద్దంకి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ పానెం హనిమిరెడ్డి విస్తృతంగా పర్యటించారు. ముందుగా మండలంలోని పెద అంబడిపూడి గ్రామం నందు అనారోగ్యం తో బాధపడుతున్న షేక్ మస్తాన్ వలిను అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్పీపీ ఇంఛార్జి పానెం హనిమిరెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.అలాగే పెద అంబడిపూడి గ్రామం నందు ఈర్తినేని వెంకట మహాలక్ష్మమ్మ మృతి చెందగా ఆమె భౌతికకాయానికి హనిమిరెడ్డి నివాళులు అర్పించారు. ముక్తేశ్వరం గ్రామం నందు షేక్ మస్తాన్‌బి భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. ముక్తేశ్వరం గ్రామం నందు అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నూరి కోటయ్యను పానెం హనిమిరెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.

## గంధ మహొత్సవంలో నాయకులు



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని జాండ్రపేట శ్రీ అమీన్ పీర్ స్వాముల వారి 48వ గంధ మహొత్సవం 8వ తేదీన ప్రారంభమై 10వ తేదీ బుధవారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వాని తులుగా చీరాల టిడిపి ఇంచార్జ్ ఎంఎం కొండయ్య రావడం జరిగింది. దర్గా నందు జరిగే పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే పర్చూరు నియోజక వర్గ వైసిపి ఇంచార్జ్ చీరాల మాజీ శాసన సభ్యులు ఆమంచి కృష్ణ మూర్తి కూడా ఆహ్వానితులుగా వచ్చి దర్గా నియమానురంగా పూజలు నిర్వహించడం జరిగింది.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

మార్టూరు, మేజర్‌న్యూస్: పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని మార్టూరు రోటరీ క్లబ్ అధ్యక్షులు తాళ్లూరి సాంబశివరావు అన్నారు. అంబేద్కర్, కిషోర్ కాలనీ ప్రధాన రహదారిలో పిజిఎన్ఎఫ్, ఎఫర్ట్ వారి సౌజన్యంతో రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు ఆధ్వర్యంలో స్థానిక మహిళలతో బుధవారం వేప,రావి,గానుగ మొక్కలు నాటారు. అనంతరం రోటరీ క్లబ్ అధ్యక్షులు తాళ్లూరి సాంబశివరావు మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణానికి చెట్లు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ మద్దుమాల కోటేశ్వరరావు, చింతల సుబ్బారావు, మాదాల సాంబశివరావు, మోటుపల్లి అంకయ్య మరియు గ్రామస్తులు, మహిళలు, స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.



## ఉత్కంఠ భరితంగా జాతీయస్థాయి క్రికెట్ పోటీలు





పంగులూరు, మేజర్ న్యూస్: మండలంలోని కొండ మంజులూరు గ్రామంలో పానెం హనిమిరెడ్డిస్ టి 20 జాతీయ స్థాయి క్రికెట్ పోటీలు రెండవ రోజైన బుధవారం ఉత్కంఠ భరితంగా జరిగాయి. ఈ పోటీలను తిలకించేందుకు దూరప్రాంతాల నుండి వందలాది మంది క్రీడాభిమానులు వచ్చారు. ప్రత్యక్షంగా రాలేని వారికోసం యూట్యూబ్ లింకు ద్వారా క్రికెట్ పోటీలను ప్రదర్శిస్తున్నామని , రెండు రోజులకే 25 వేల మంది ప్రేక్షకులు ఆన్లైన్లో జాతీయస్థాయి క్రికెట్ పోటీలను వీక్షించారని టోర్నీ చైర్మన్ కరణం స్వామి తెలిపారు. అభిమానుల కేరింతలు ,డీజేల సౌండ్ల మధ్య క్రికెట్ పోటీలు జరిగాయి. బుధవారం ఉదయం పూట జి లెవెన్ హైదరాబాద్, ఎం ఏ కే క్రికెట్ క్లబ్ బళ్ళారి జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్లో మొదట టాస్ గెలిచిన హైదరాబాద్ జట్టు, టాస్ గెలిచి, బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో హైదరాబాద్ జట్టు 18 ఓవర్లలో, 99 పరుగులు చేసి, ఆల్ అవుట్ అయింది. అనంతరం బ్యాటింగ్ చేసిన బళ్లారి జట్టు,9.4 ఓవర్లలోని 8 వికెట్ల నష్టానికి 100 పరుగులు చేసి విజయం సాధించింది. బళ్లారి జట్టుకు చెందిన క్రాంతి కుమార్ మూడు ఓవర్లు వేసి ,11 పరుగులు ఇచ్చి,3 వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కి ఎందుకు అయ్యాడు. మధ్యాహ్నం చెన్నై ,జాం ఖండ్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. మొదట టాస్ గెలిచిన చెన్నై జట్టు, నిర్ణీత 20 ఓవర్లలో 163 పరుగులు చేసి ఆల్ అవుట్ అయ్యారు. అనంతరం బ్యాటింగ్ చేసిన ఝూర్ఖండ్ జట్టు, 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి166 పరుగులు చేసి విజయం సాధించింది. ఝూర్ఖండ్ జట్టుకు చెందిన ఎస్. యాదవ్41 బంతుల్లో53 పరుగులు చేసి విజయానికి తోడ్పడ్డాడు. ఝూర్ఖండ్ జట్టుకు చెందిన సైదా నాలుగు ఓవర్లలో 26 పరుగులు ఇచ్చి, మూడు వికెట్లు తీశాడు. మ్యాన్ ఆఫ్ మ్యాచ్ కి ఎంపిక అయ్యాడు.

## మహిళ ఉరివేసుకొని ఆత్మహత్య



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చల్లారెడ్డి పాలెం పంచాయతీ పరిధిలోని కొనిజేటి చేనేతపురిలో ఓ మహిళ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. స్థానికులు ఇచ్చిన సమాచారం ప్రకారం మంగళవారం రాత్రి అందరూ నిద్రపోయే సమయంలో ఈ ఘటన జరిగింది ఉండవచ్చని, ఉదయం తలుపులు తీయకపోవడం వల్ల అనుమానం తో పోలీసులకు సమాచారం ఇచ్చారని తెలిపారు. చనిపోయిన మహిళ పేరు లేళ్ళ విజయలక్ష్మి (43)ఆమె కు శంకర్ అనే కుమారుడు ఉద్యోగం ప్రయత్నంగా హైదరాబాద్ వెళ్లడం జరిగిందని అంతా సద్దుమానిగాక ఆమె ఆత్మహత్య చేసుకొని ఉండొచ్చని అనుమానం. అందిన సమాచారంపై వేటపాలెం ఎస్ఐ జీ.సురేష్ హుటాహుటిన సంఘటన స్థలానికి వెళ్లి తలుపులు పగులగొట్టి వేలాడుతున్న విజయలక్ష్మి మృత దేహాన్ని దింపించినట్లు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

## ఆడుదాం ఆంధ్ర పోటీలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఆడుదాం ఆంధ్ర గ్రామస్థాయిలో పూజ చేసుకుని బుధవారం మండల స్థాయిలో లెవెల్‌లో జరుగుమల్లి హైస్కూల్‌లో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం వాలీబాల్ కబాడీ ఆటలకు ఎంపీడీవో కే.జల జాస్మి ఉత్వరులు జారీ చేశారు. కబాడీ టీంకి ఇంచార్జిగా షేక్ షరీఫ్ బ్రహ్మయ్య సురేష్ను నియమించినట్టు ఎంపీడీవో తెలిపారు షరీఫ్ టాస్క్ వేసి ఆటను ప్రారంభించారు. జరుగుమల్లి వర్కెస్ చదువు పాడు ఆడగా జరుగుమల్లి టీం విజయం సాధించిందని దీనికి స్పెషల్ అధికారి ఎంఈఓ 2 శ్రీనివాసులు, మండల స్థాయి ఆటగాళ్లు సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు. రేపు జరగబోవు ఫైనల్ ఆటకు ఎడ్లూరుపా డు ఫైనల్ మ్యాచ్‌గా జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికులు మద్దతు తెల్పిన జనసేన నాయకులు



దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో దర్శి నగర పంచాయతీ వద్ద గత వారం రోజుల నుంచి మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతుగా జనసేన నాయకులు మద్దతుగా సంఘీభావం తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులకి భోజనం ఏర్పాటుచేశారు. కార్మికులు దర్శి నియోజకవర్గ జనసేన నాయకులు వరికూటి నాగరాజు మద్దతు తెలిపారు. దర్శి జనసేన నాయకులు షేక్ ఇర్షద్ పాశం వెంకటేష్, నీలి శెట్టి ప్రభు, ఓబులాపురం ఏడుకొండలు, బండారు సుబ్బారావు , నీలిశెట్టి ఏడుకొండలు, పసుపులేటి శీను, శివశంకర్, కోటి, నాగిశెట్టి అజయ్ కుమార్, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీల్లో మహిళలు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: చంద్రన్న సంక్రాతి సంబరాలలో భాగంగా బుధవారం మద్దిపాడు మండలం ఏడుగుండ్లపాడు గ్రామంలో సంతనూతలపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంచార్జి బి.ఎన్.విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు కార్యక్రమం నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల కార్యక్రమంలో మెదటి బహుమతి కె.విజయ దుర్గ, రెండవ బహుమతి కె.అంజలీ గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండవ సుజాత, గ్రామ సర్పంచ్ శిల్ప సౌందర్య, దాసరి రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# 19న విజయవాడలో అంబేద్కర్ విగ్రహావిష్కరణను జయప్రదం చేయాలి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఈ నెల 19 తేదీన విజయవాడలో 129 అడుగుల అంబేద్కర్ విగ్రహా విష్కరణ కార్యక్రమం చేపడుతున్నట్టు ఈ కార్యక్రమా నికి విజయవంతం చేపట్టాలని రాష్ట్ర పట్టణ అభివృద్ధి, పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ బాబు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఒంగోలు ఎ1 ఫంక్షన్ కార్యాలయంలో కొండెపి నియోజకవర్గం ఆరు మండ లాల కార్యకర్తలు, నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత జరుగుమల్లి మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి ఘనంగా సత్కార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జగనన్న మీద చూపిస్తున్న ఆప్యాయత మర్చిపోనని మీతో పాటు పనిచేస్తాను మీతో కలిసి ఉంటాను పార్టీని గెలిపించుకుందాం పదవులు ముఖ్యం కాదు పార్టీ ముఖ్యం మీ వెంట నేను ఉంటా నా వెంట మీరు ఉండండి గ్రామాల్లో వెళ్దాం ప్రజలను కలుద్దాం పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు తీసుకున్న వెళ్దాం అంటూ మంత్రి సమాధానం ఇవ్వడంతో మండల కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ మాట్లాడుతూ మాకు పదవులు ముఖ్యం కాదని పార్టీ కోసం పనిచేస్తామని పార్టీని గెలిపించుకుంటామని మిమ్మల్ని కొండెపి నియోజకవర్గం నుంచి అధిక మెజార్టీ గెలిపించేందుకు సాయి శక్తులుగా పనిచేస్తామని కన్వీనర్ బత్తిన మధోన్ మనోహర్ తెలిపారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం 129 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం నియోజకవర్గ నుంచి మండలాల నుంచి గ్రామాల నుంచి ప్రజలను అధిక సంఖ్యలో తరలించేందుకు గ్రామాల్లో ప్రతి కార్యకర్త నాయకులు పనిచేయాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. మంత్రి సన్మాన కార్యక్రమంలో జరుగుమల్లి వైసిపి నాయకుడు దుంప అనిల్ కుమార్ రెడ్డి, కే.ప్రశాంత్ రెడ్డి, మండల జేఏసీ కన్వీనర్ టి.రామచంద్రయ్య పాల్గొన్నారు.

## పశు బీమా పథకం పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలి



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పశుపోషకులు పశు బీమా పథకాన్ని సద్విని చేసుకొని ప్రయోజనం పొందుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ కే బేబీ రాణి పేర్కొన్నారు. టంగుటూరులో జరుగుతున్న గాలి కుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమమును డాక్టర్ బేబీ రాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పశు బీమా పథకం మరల తిరిగి ప్రారంభమైనదని ప్రతి పశు పోషకులు తప్పనిసరిగా తమ పశువులను రైతు భరోసా కేంద్రాల ద్వారా, పశు వైద్యశాల ద్వారా పశువులను బీమా చేయించుకోవాలని పసుపోసుకులను కోరారు. పశు పోషకులకు సబ్సిడీ పైన పశుగ్రాస విత్తనాలు మండలంలోని అన్ని పశువైద్యశాలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పశుపోషకులు మండలంలోని అన్ని పశు వైద్యశాలలో, రైతు భరోసా కేంద్రాలలో తమ పశువులకు విధిగా గాలికుంటు టీకాలు వేయించుకోవాలని రైతులకు సూచించారు. టంగుటూరులో జరుగుతున్న గాలికుంటు నివారణ టీకా కార్యక్రమం పట్ల డాక్టర్ కే.బేబీ రాణి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కసుకుర్తి సుధీర్ బాబు, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## దాసరిపల్లెలో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిన 10 కుటుంబాలు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దాసరిపల్లి గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తలు కనిగిరి తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో కండువా కప్పి ఆహ్వానించారు. హనుమంతుడుపాడు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరపతి రెడ్డి, ఆర్‌టిఆర్ కాటేపల్లి చిన్న ఆవులయ్య ఆధ్వర్యంలో నరసింహారెడ్డి నాయకత్వానికి ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు ముర హరి నరసయ్య, గాయం రామిరెడ్డి, కోటపాటి రమేష్ రెడ్డి, బ్రహ్మారెడ్డి, తెలుగుదేశంపార్టీ నాయకులు పాల్గొ న్నారు.

## ఒంటికాలిపై నిలుచుని అంగన్‌వాడీలు దండంతో నిరసన



దర్శి, మేజర్‌న్యూస్: అంగన్‌వాడీలు ప్రభుత్వ నోటీసులకు బయపడేది లేదని, వేతనాలు పెంచేవరకు సమ్మె కొనసాగుతుందని అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ దరిశి ప్రాజెక్టు అధ్యక్షురాలు తిరపతమ్మ డిమాండ్ చేశారు. 30వ రోజు దర్శి ఐ.సి.డి.ఎస్ ఆఫీసు వద్ద అంగన్ వాడీలు సమస్యలను పరిష్కరించాలని దండం పెట్టి ఒంటి కాలిపై నిలుచుని సమ్మె చేసి నిరసన తెలిపారు.సిఐటియు నాయకులు సందు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం, అధికారులు బెదిరింపులకు బయపడేది లేదని, వైసిపి నాయకులు అంగన్ వాడీలను బెదిరించడం మానుకోవాలని, రాజకీయ తొత్తుల మాటలు వినకుండా అంగన్ వాడీలు రాష్ట్ర వ్యాప్తంగా వేతనాల పెంపుకోసం పోరాటం చేస్తున్నారని పరిష్కరించవలసినది ప్రభుత్వమే అని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు సుజాత, బాలమ్మ, నాగమణి, నాగజ్యోతి, చైతన్య భారతి, ప్రశాంతి, మేరి కుమారి, మల్లేశ్వరి, తాండవ రంగారావు, ఈమని నాగేశ్వరరావు, పంటా ఏడుకొండలు పాల్గొన్నారు.

## వేమూరు నియోజకవర్గంలో మాజీ మంత్రి విస్తృత పర్యటన



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు నియోజ కవర్గ పరిధిలోని చుండూరు మండల గ్రామమైన పెదగాదెలవర్రు,వేమూరు మండలంలోని జంపని గ్రామాలకు చెందిన ఇరువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల మృతి సందర్భంగా రాష్ట్ర మాజీ మంత్రి నక్కా ఆనందబాబు బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.చుండూరు మండలంపెద్దగాదెలవర్రు గ్రామానికి చెందిన మామిళ్ళపల్లి వెంకటరావు,తల్లి మామిళ్ళపల్లి వెంకట సుబ్బమ్మ (80) మంగళవారం సాయంత్రం అనారోగ్య సమస్యల కారణాలతో మరణించారు.జంపని గ్రామానికి చెందిన తెలు గుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త నన్నేపాగ విల్సన్(రవిబాబు) కుమార్తె అనూష(25)ఇటీవల అనారోగ్య సమస్యల కారణంతో మరణించారు.ఇరువురు మృతుల కుటుంబ సభ్యులను ఆయా గ్రామాల పార్టీ శ్రేణులతో కలిసి,మాజీ మంత్రి ఆనందబాబు వారి చిత్రపటాలకు,మరో ప్రాంతంలో వారి మృతదేహాలకు నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కబడ్డీని ప్రారంభించిన సర్పంచ్ సురేష్ బాబు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం భాగంగా బుధవారం కబడ్డీ పోటీలను స్థానిక సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఈ ఆటల పోటీల వల్ల యువత మానసిక ఉల్లాసముతో ఉంటూ ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుందని వారన్నారు. ఈ కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మక తీసుకొని గ్రామీణ క్రీడలను ప్రోత్సహించారని ఆయన అన్నారు.

### నేడు టీడీపీ కార్యాలయం సమావేశం

దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం సమావేశం జరుగుతుందని పట్టణ పార్టీ అధ్యక్షులు యాదగిరి వాసు తెలిపారు. టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమం ఏర్పాట్లు గురుంచి మాట్లాడేందుకు సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దర్శి తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఉదయం 10 గంటలకి ఈ నేల 18న నిర్వహించే కార్యక్రమాలు గురుంచి చర్చింటాం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, నగర పంచాయతీ చైర్మన్ పిచ్చయ్య, మండల పార్టీ అధ్య క్షుడు వెంకటేశ్వర్లు, సీనియర్ టిడిపి నాయకులు కౌన్సిలర్లు బూత్ కన్వీనర్లు, క్లస్టర్స్, వార్డు ప్రెసిడెంట్ పలు హోదా లలో ఉన్న నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొనాల్సిం దిగా వాసు కోరారు.

### వైసీపీ నుండి టీడీపీ లోకి భారీ చేరిక



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం, పడమర బాపట్ల పంచాయతీ, వైయస్ ఆర్ నగర్ నుండి 46 మంది వైసిపి కార్యకర్తలు బాపట్ల మండల మాజీ అధ్యక్షులు కావూరి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యం లో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకొని పార్టీ లోకి చేరారు.

## 22వ రోజుకు చేరిన సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె

ఒంగోలు, మేజర్‌న్యూస్: సమగ్ర శిక్ష నిరవధిక సమ్మె 22వ రోజు జేఏసీ అధ్యక్షులు అయినటువంటి హరి బాబు ఆధ్వర్యంలో జరిగింది. బుధవారం రాష్ట్రస్థాయి నిరసనలో భాగంగా మన ప్రకాశం జిల్లాలో సమగ్ర శిక్ష కుటుంబ సభ్యులు పొర్లు దండాలు పెడుతూ నిరసన తెలియజేశారు. మద్దతుగా ఎ.పి.టిఎఫ్ నాయకులు ఖజావలి మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో ఉద్యోగులకు ప్రాధాన్యత లేకుండా పోయిందన్నారు. బండ్లమూడి హై స్కూల్ ప్రిన్సిపాల్ కాంతరావు మాట్లాడుతూ మీ న్యాయమైన కోరికలన్నీ వెంటనే పరిష్కరించాలని తెలియజేశారు.